



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States





సంపుటి : 23 | సంచిక : 190 | ది.1-10-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# ప్రపంచ సమస్యలకు పరిష్కారం భారతీయ తత్వచింతనే

- భారతీయ తత్వ బోధనలను పాఠశాల విద్యా ప్రణాళికలో భాగం చేయాలి
- భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు
- ప్రముఖ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకల్లో ప్రసంగం





**మంగళగిరి,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ తత్వ చింతనే పరిష్కారమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శత జయంతి సందర్భంగా సోమవారం నాగార్జున విశ్వవిద్యాలయం లో ప్రొఫెసర్ సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో–ఏషియన్ ఫిలాసఫీ నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానందమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను" ఆన్ ఎడ్యుకేషన్ & ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్" పేరుతో అశోక్ వోహ్రా , కె రమేష్ సంపాదకత్వం లో తీసుకువచ్చిన పుస్తకాన్ని, ఆయన స్మృతి చిహ్నంగా తీసుకువచ్చిన పోస్టల్ కవర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ "ఆధునిక విద్యాభ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి,సమాజ వికాసానికి ఎంతో మేలు చేసే విషయం. అయితే ఒక ప్రత్యేక భాగానికే పరిమితం కాకుండా బాల్యదశ నుంచే పాఠ్య ప్రణాళికలో మన తత్వ విజ్ఞానాన్ని క్రమబద్ధమైన భాగంగా చేయడం వల్ల దీర్ఘకాలికంగా మన దేశానికి ఎంతో ప్రయోజనకరం." అని సూచించారు. వివిధ ఉపనిషత్తుల్లో మహర్షులు చేసిన బోధనలను ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు ఉటంకించారు. వృక్షో రక్షిత రక్షితః, వసుధైక కుటుంబకం, మానవసేవే మాధవసేవ, అహింసా పరమో ధర్మః వంటి ఎన్నో తాత్విక బోధనలు ప్రపంచ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం చూపిస్తాయి అని స్పష్టం చేశారు. విద్యార్థి దశలోనే సరైన, సానుకూల బీజాలు నాటగలిగినప్పుడే మంచి పౌరులు, తద్వారా మంచి సమాజం ఏర్పడుతుందని చెప్పారు. భారతీయ తత్వ దర్శనమే ఇందుకు సరైన పరిష్కారం అన్నారు. " ప్రపంచం నలుమూలల విస్తరిస్తున్న పెడపోకడలకు భిన్నమైన సమాజంగా మనం ఎదగాలన్నా, ప్రపంచం మనల్ని అనుసరించాలన్నా తిరిగి మనం మన మూలాలకు వెళ్లాలి. మన విద్యా విధానాన్ని సమూలంగా మార్చుకోవాలి. నూతన విద్యా విధానం ఈ దిశగా కృషి చేస్తోంది. " అని పేర్కొన్నారు. "జీవ చైతన్యం, జీవితపు చైతన్యం విషయంలో భారత ఉపఖండం కొన్ని వేల సంవత్సరాలుగా మిగిలిన ప్రపంచం కన్నా ముందు ఉంది. విశ్వ గురువుగా ఆవిర్భవించింది. ప్రపంచం నలుమూలల ఎంతోమందికి చైతన్యపు వెలుగులను చూపించింది. భారత ఉపఖండంలో ఈ జిజ్ఞాసతోనే ఎందరో ఋషులు, మహర్షులు అవతరించారు. వేద వేదాంగాలు, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు, త్రిపిటికలు అవతరించాయి. తత్వాన్ని బోధపరిచాయి. బోధపరుస్తూనే ఉన్నాయి. భారతీయ తత్వశాస్త్రంలో అటు లౌకిక, ఇటు అలౌకిక చింతనలు ఎన్నో ఉన్నాయి. ఆధ్యాత్మిక, తార్కిక, శాస్త్ర విజ్ఞాన చింతనలు ఇమిడి ఉన్నాయి. ఇంతటి బహుళ తాత్వికచింతనలు ప్రపంచంలోని మరే దేశంలోనూ ఆవిర్భవించలేదు. తత్వపు వెలుగులను ప్రసరింప చేయడానికి ఈ పుణ్య భూమిలో ఎందరో మహనీయులు తమ జీవితాలను ధారపోశారు. " అని చెప్పారు. 20వ శతాబ్దంలో జిడ్డు కృష్ణమూర్తి , డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారతీయ తత్వ శాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన గొప్ప జ్ఞాని కొత్త సచ్చిదానందమూర్తి అని అన్నారు. "జ్ఞాన సముపార్జనలో, దాన్ని పదిమందితో పంచుకోవడంలో వారు చూపిన తపన నేటి తరానికి స్ఫూర్తిదాయకం." అని వెంకయ్య నాయుడు చెప్పారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సచ్చిదానంద మూర్తి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్థాయికి ఎదగడం వెనక ఆయన స్వయంకృషి ఉందన్నారు.

# ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియ...

- టీచర్ ఉద్యోగం ఉద్యోగం కాదు.. భావోద్వేగం..
- పేదలకు మంచి విద్యను అందించడమే మా విధానం..
- వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్
- డీఎస్సీ ఫలితాల ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామని ప్రకటన



**హైదరాబాద్,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ వృత్తి అనేది ఉద్యోగం కాదని భావోద్వేగమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగమనేది తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉందని, నియామకాలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమం సాగిందన్నారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డీఎస్సీ–2024 ఫలితాలను రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో కేవలం ఒకసారి డీఎస్సీ నిర్వహించి 7,857 పోస్టులు భర్తీ చేస్తే, తమ ప్రజా ప్రభుత్వం పది నెలల్లోనే 11,062 పోస్టులకు డీఎస్సీ నిర్వహించిందని తెలిపారు. ప్రతి పోస్టుకు 1:3 నిష్పత్తిలో ధ్రువపత్రాల పరిశీలన చేపడతామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు అక్టోబరు 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామని, ఆయా అభ్యర్థుల కుటుంబాల్లో దసరా పండగకు ముందే పండగ వాతావరణం నెలకొనేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాత టెట్ నిర్వహించాలని నిరుద్యోగుల నుంచి విజ్ఞప్తి వస్తే మరోసారి టెట్ నిర్వహించగా డీఎస్సీ రాసేందుకు అదనంగా 1,09,168 మంది అభ్యర్థులు అర్హత సాధించారని ముఖ్యమంత్రి చెప్పారు. డీఎస్సీ రాత పరీక్షలను జులై 18వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు 26 సెషన్లలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) నిర్వహించినట్లు సీఎం తెలిపారు. డీఎస్సీ, టెట్ నిర్వహణలో సమర్థంగా వ్యవహరించారని, బాగా కష్టపడ్డారని విద్యా శాఖ అధికారులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు.

**వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్....**

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా తెలంగాణవ్యాప్తంగా వంద నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు వేర్వురుగా ఉండడంతో పిల్లల్లో ఆత్మనూన్యత భావం ఏర్పేడదని.. దానిని తొలగించి వారి సమగ్ర వికాసానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం వివరించారు. ప్రతి నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో.. రూ.వంద కోట్లతో ఒక్కో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని సీఎం తెలిపారు. ఇప్పటికే కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదలకు విద్యను అందించాలనే ఆలోచన గత కేసీఆర్ ప్రభుత్వానికి లేదని, అందుకనే పదేళ్లలో కేవలం ఒక్క డీఎస్సీ మాత్రమే వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. విద్యకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే డీఎస్సీ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నామని, తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శమని ముఖ్యమంత్రి తెలిపారు. గత ప్రభుత్వం విద్యా శాఖను నిర్లక్ష్యం చేసిందని, బడ్జెట్ కేటాయింపులు తక్కువగా చేసేదని, తాము అధికారంలోకి వచ్చాక విద్యా శాఖకు నిధుల కేటాయింపు పెంచామని, భవిష్యత్‌లో నిధులు మరింతగా కేటాయిస్తామని సీఎం అన్నారు. గత ప్రభుత్వం కోళ్ల షెడ్లు, అద్దె గృహాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేసిందని, కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ప్రస్తుతం ఆయా వసతిగృహాల్లో ఎదురవుతున్న సమస్యలపై కొన్ని పార్టీలకు చెందిన మీడియాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నవాళ్లు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతోనే ఆ సమస్యలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఆయా పాఠశాలల్లో వసతులు లేవంటూ తమపై విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి మండిపడ్డారు. అందుకే తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం ఏళ్ల తరబడి టీచర్ల ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టలేదని సీఎం విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఎటువంటి వివాదాలకు తావు లేకుండా బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ చేపట్టామని ఆయన తెలిపారు. విద్యపై పెట్టేది ఖర్చు కాదని.. పెట్టుబడి అని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థుల సంఖ్యతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

# ప్రమాణాల మెరుగుదల, టీచర్స్ కెపాసిటీ బిల్డింగ్ పై దృష్టిసారించాలి!


- స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఫీడ్ బ్యాక్ కు ప్రత్యేక యాప్ రూపొందించండి
- పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



**అమరావతి,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు సాల్ట్ ప్రాజెక్టు ద్వారా సమగ్ర శిక్షణ ఇచ్చి, కెపాసిటీ బిల్డింగ్ చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అక్టోబర్ నెలాఖరులోగా స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలకు శిక్షణ పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలల్లో సౌకర్యాలు, ఫలితాల మెరుగుదలలో ఎస్ఎంసి సభ్యులకు మరింత అర్థవంతమైన భాగస్వామ్యం కల్పించాలని కోరారు. స్కూళ్ల నిర్వహణపై ఫీడ్ బ్యాక్ కోసం రూపొందించిన యాప్ లలో ఎస్ఎంసి సభ్యులు చేయాల్సిన పనులను ప్రధానోపాధ్యాయులు చేయవద్దని అన్నారు. ఎస్ఎంసి సభ్యుల అభిప్రాయ సేకరణకు ప్రత్యేకమైన యాప్ డిజైన్ చేయాల్సిందిగా మంత్రి సూచించారు. ప్రతిస్కూలుకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను వెంటనే సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. విద్యాకానుకకు సంబంధించి బాలురు, బాలికలకు ఒకేరకమైన ప్యాట్రన్ ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు అందజేసే పాఠ్యపుస్తకాల్లో ఎట్టి పరిస్థితుల్లో రాజకీయపరమైన రంగులు, కంటెంట్ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కోసం వేలకోట్లు ఖర్చుచేస్తున్నా హాజరుశాతం కేవలం 70శాతం మాత్రమే ఉండటానికి గల కారణాలను అన్వేషించాలని, హాజరుశాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇస్తున్న బ్యాగులు, షూస్, డిక్షనరీల నాణ్యతపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్రశిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో వరద బాధితులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల భారీ విరాళం

- ఇటీవల ఏపీలో భారీ స్థాయిలో వరదలు
- ఇప్పటికీ ముందుకొస్తున్న దాతలు
- రూ.5.9 కోట్ల విరాళం అందించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు



**అమరావతి, సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఏపీలో ఇటీవల సంభవించిన వరదలు లక్షలాది మందిపై ప్రభావం చూపాయి. దాతలు పెద్ద మనసుతో స్పందించి వరద బాధితులకు విరాళాలు అందిస్తున్నారు. తాజాగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) ఉద్యోగులు ఏపీ వరద బాధితుల సహాయార్థం రూ.5.9 కోట్ల భారీ విరాళం అందించారు. ఆ మేరకు యూబీఐ సీఈవో, ఎండీ ఏపీ సీఎం చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు. అటు, మంత్రి నారా లోకేశ్ ను కలిసి పలువురు విరాళాల చెక్కులు అందించారు. కేరళకు చెందిన పెన్వర్ ప్రొడక్ట్స్ సంస్థ ఎండీ ఫిలిప్స్ థామస్ రూ.50 లక్షల విరాళం ఇచ్చారు. శశి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ రూ.25 లక్షలు అందించారు.

# హైదరాబాద్ నగరం... భిన్న సంస్కృతుల నిలయం

- ఓనం వేడుకల్లో తెలంగాణ మంత్రి సీతక్క



**హైదరాబాద్,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగరం ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకుంటుందని, అందుకే వివిధ రాష్ట్రాలకు,ప్రాంతాలకు చెందినవారు ఇక్కడికి రావడానికి ఇష్టపడటమే కాక, వారి సొంత ప్రాంతంగా భావిస్తారని తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శేరిలింగంపల్లి,నల్లగండ్ల మళయాళీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20 గెటెడ్ కమ్యూనిటీలకు చెందిన దాదాపు 800లకుపైగా ఉన్న మళయాలీ కుటుంబాలు నల్లగండ్లలోని ఎపిస్టెమో విధ్యాసంస్థలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీక్కతోపాటు ప్రత్యేక అతిధిగా అన్విత గ్రూప్ సీఎండీ అచ్యుత రావు బొప్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ హైదరాబాద్ నగరం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరూ తమ సంస్కృతి సంప్రదాయాలను ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వం సైతం ఎలాంటి తారతమ్యాలకు తావివ్వకుండా, ప్రతి ఒక్కరిని కడుపున పెట్టుకొని చూసుకుటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరానికి భారీ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి,తమ వ్యాపారాలను విస్తరించడానికి ముందుకొస్తున్నాయన్నారు. బొప్పన అచ్యుతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ పండుగ వచ్చినా అందరూ కలసి కట్టుగా చేసుకుంటారని, ఒక కుటుంబంలా వ్యవహరిస్తారన్నారు. ఇలాంటి అద్భుతమైన వేడుకలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అందరి అదరాభిమానాలతో హైదరాబాద్, విశాఖపట్నం, దుబాయ్, అమెరికాలలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు నిర్వహిస్తున్నామని వివరించారు. గత 20 సంవత్సరాలుగా దుబాయ్ ప్రస్థానం నుండి తమ సంస్థతో మలయాళీ కుటుంబాలకు ఉన్న అనుబంధం ప్రత్యేక మైనదన్నారు. వేడుకలో బాగంగా పుష్పాలంకరణ, గోషయాత్ర, కేరళ క్రీడలతో కూడిన ఓనంకలి,అరిటాకులతో నిర్వహించే సద్య, మళయాలీల సంస్కృతిక నృత్యమైన కథాకళి తదితర కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో అన్వితా గ్రూపు డైరెక్టర్ నాగభూషణం బొప్పన తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు అవసరమైన స్కిల్స్ అందించేలా సీడ్ యాప్ ద్వారా శిక్షణ

- సీడ్ యాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి



**విజయవాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను అందించేలా సీడ్ యాప్ ద్వారా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడ్ యాప్) నూతన ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పరిపాలనా భవనం రెండో బ్లాక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ కార్యాలయం లో ఛైర్మన్ గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఎంపిక చేసిన 20 మంది ఛైర్మన్లతో ముఖ్యమంత్రి మాట్లాడి లక్ష్యాలను నిర్దేశించారన్నారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారని, అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. అదేవిధంగా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. సీడ్ యాప్ సంస్థ ద్వారా పరిశ్రమలకు కావాల్సిన శిక్షణను యువతకు ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం తో లింక్ అప్ అయిన పథకాలు అనేకం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఏపీ సీడ్ యాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సెంటర్ల ద్వారా యువతకు శిక్షణ అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అభివృద్ధి దిశగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన మాన్ పవర్ ను అందిస్తామని, సెక్టర్ల వారీగా పరిశ్రమల వారితో చర్చిస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పథకాలకు ఎటువంటి నిధుల కొరత లేకుండా తప్పక కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుంగా కృషి చేసి అభివృద్ధి చేస్తానన్నారు. తొలుత ఆయనకు కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఎల్ సీ బీటీ నాయుడు, సీడ్ యాప్ సీఈవో ఎం.కే.వీ. శ్రీనివాసులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భువనమ్మకు మంత్రి సవిత ధన్యవాదాలు



**అమరావతి,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** చేనేత కార్మికులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పండగల నేపథ్యంలో చేనేత వస్త్రాలు ధరించాలని, నేతన్న కళాకారులకు అండగా నిలవాలని నారా భువనేశ్వరి పిలుపునివ్వడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నిజం గెలవాలి పర్యటన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల కష్టాలను నారా భువనేశ్వరి స్వయంగా చూశారన్నారు. యాసిడ్, బ్లీచింగ్ మధ్య నిల్చొని ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా రేయింబవళ్లు ప్రజల కోసం వస్త్రాలు రూపొందిస్తున్న చేనేతలకు అండగా నిలవాలని, రాబోయే దసరా, దీపావళి పండలకు చేనేత వస్త్రాలు కొనుగోలు చేద్దామని ఆమె పిలుపునివ్వడం సంతోషదగ్గ విషయమన్నారు. చేనేత కార్మికులను ఆదుకోడానికి సీఎం చంద్రబాబు ఇప్పటికే కార్యాచరణ చేపట్టారన్నారు. నేతన్నల అభివృద్ధికి 2014–19లో అమలు చేసిన పథకాలన్నింటినీ మరోసారి అమలు చేయనున్నామని మంత్రి వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన చేనేత, జౌళి శాఖ సమీక్షలోనూ సీఎం చంద్రబాబునాయుడు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. చేనేతలకు 365 రోజులూ పని కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ప్రస్తుతమున్న ట్రెండ్ కు అనుగుణంగా దుస్తుల తయారీలో నేతన్నలకు శిక్షణీవ్వడంతో పాటు మార్కెటింగ్ సదుపాయం కూడా కల్పించనున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు నిర్వహించడం, ఈ కామర్స్ లో చేనేత వస్త్రాల విక్రయాలకు అవకాశం కల్పించడంపై తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భువనమ్మ పిలుపు మేరకు ప్రజలు స్పందించి, చేనేత వస్త్రాలను వారానికి ఒకసారైనా ధరించాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో కోరారు.

# అక్టోబరు 3నుండి 12 వరకు శరన్నవరాత్రి వేడుకలు

● 9 రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు,అన్నదానం



**కాకినాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** అక్టోబర్ మూడో తేదీ నుండి 12 వరకు కాకినాడ నగరంలోని పేరెన్నిక గన్న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి నారాయణరావు (బాబ్జి) తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తొమ్మిది రోజుల పాటు నిత్య పూజలు, అవతారాలతో నిర్వహి స్తామని చెప్పారు. సోమవారం ఆలయంలోని కళ్యాణమండపంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ఈ తొమ్మిది రోజులు పాటు నిర్వహించే అన్నదానానికి ఒక అజ్ఞాత భక్తురాలు ఒక లక్ష 116 రూపాయలు బహుకరించిందని అలాగే రెండున్నర కిలోల వెండి కిరీటంను కూడా మరొక భక్తుడు అందించారని చెప్పారు. ఈ తొమ్మిది రోజులపాటు భక్తులకు ప్రసాదం, అల్పాహార భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులకు చెప్పారు. అలాగే ట్రాఫిక్ ఆటంకాలు లేకుండానూ కోనేరులో ఉన్న నీరు కలుషితంగా ఉందని దాన్ని మార్చు చేయాలని సూచించారు.భక్తులు అందించే నగదు,కానుకలతో తిరిగి ఆలయ అభివృద్ధికి, భక్తులకు వినియోగించాలని వనమాడి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆర్ జెసీ కే.సుబ్బారావు, ఈవో ఉండవల్లి వీర్రాజు, నగర టిడిపి అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన నాయకుడు సంగిశెట్టి అశోక్, పురోహితులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు అమ్మవారి ఆలయ దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే వనమాడిని ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతించారు.

# ఆహ్లాదకరమైన భోదనతో అద్భుత విజయాలు సాధించవచ్చు

● ప్రొపెసర్ కె.వి.ఎస్.జి మురళీకృష్ణ





**కాకినాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఆహ్లాదకరమైన భోదనతో అద్భుత విజయాలు సాధించవచ్చని జెఎన్ టియుకె ఉపకులపతి కె.వి.ఎస్.జి మురళీకృష్ణ పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి,పాఠశాల విద్యాశాఖ మరియు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ బోధనలో నూతన పోకడలు, ఆవిష్కరణలు అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నాయుడు జె.ఎన్.టి.యు అలుమినీ సమావేశ మందిరం నందు నిర్వహించారు.కార్యక్రమంలో 340 మంది సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ ఉప కులపతి కె.వి.ఎస్.జి మురళీకృష్ణ మాట్లాడుతూ నూతన బోధనా పద్ధతులు ఆవిష్కరణ తో విద్యార్థులను అభ్యాసం పట్ల ఆకర్షంచగలమని తెలిపారు. విద్యార్థులకు అనవసరమైన సాంకేతిక అందించాలన్నారు. అప్ కాస్ట్ సభ్య కార్యదర్శి బి.వి.ఎ కృష్ణ మూర్తి, జిల్లా విద్యాశాఖధికారి పిల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్ మాట్లాడుతూ ఈ శిక్షణ చాలా వినూత్నం మయినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం,పరిశోధన పద్ధతి అనే అంశంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామచంద్రాపురం అధ్యాపకులు డాక్టర్ ఎన్.శ్రీనివాస్ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం, పరిశోధన పద్ధతి అనే అంశంపై అనేక విషయాలను పరిశోధన ఆవశ్యకత, సహజ అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల గురించి వివరించారు. సైన్స్ బోధనలో యాప్స్ ఆవశ్యకత అనే అంశాలపై జె.ఎన్.టి.యు కాకినాడ సంచాలకులు, సమాచార సాంకేతిక మౌలిక వసతులు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ప్రొఫసర్ డాక్టర్ ఎ.ఎస్.ఎన్ చక్రవర్తి సైన్స్ బోధనలో యాప్స్ ఆవశ్యకత అనే విషయన్ని తెలియజేసారు.యాప్స్ ను సరైన రీతిలో ఉపయోగించడం వలన బోధన సరళీకృతం అవుతుంది. అనేక బోధన యాప్స్ గురించి వివరించడం జరిగింది. జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ సంచాలకులు,లీగల్ సెల్, ఫోన్ ప్రభుత్వ వ్యవహారాలు ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ప్రొఫెసరు డాక్టర్ ఎన్. బాలాజీ సైన్స్ విద్యలో కృత్రిమ మేధస్సును ఉపయోగించడం ద్వారా ఎటువంటి పలితలు సాదించవచ్చో తెలియజేసారు.భవిష్యత్ కృత్రిమ మేధస్సును ఉపయోగించడంతోల అనేక మార్పులు సంతరించుకుంటన్నయని తెలిపారు. విద్యార్థులు అవసరాలకు అనుగుణంగానే వ్యక్తిగత బోధన చేయవచ్చు అన్నారు. జె.ఎన్.టి. యు కాకినాడ సంచాలకులు, స్కూల్ ఆఫ్ పుడా టెక్నాలజీ ప్రొఫసర్ డాక్టర్ ఎమ్. రమేష్ సైన్స్ లో నూతన ఆవిష్కరణ గురించి వివరించారు. సైన్స్ ఆవిష్కరణ లతో సహజ అబివృద్ధి సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అలపాటి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్.రవి , జిల్లా సమన్వయకర్తలు రాజారావు,ఎమ్. శ్రీనివాస్, కృష్ణారావు, గోవిందరాజులు,వాకడ వెంకట రమణ, రవిశంకర్ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య గ్లోబల్ హాస్పిటల్లో ఘనంగా హార్ట్ డే అవగాహన ర్యాలీ

● ఉచిత గుండె పరీక్షలు





**కాకినాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** వరల్డ్ హార్ట్ డే సందర్భముగా సూర్య గ్లోబల్ హాస్పిటల్స్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా కార్డియాక్ క్యాంప్ నిర్వహించి ఉచితంగా 'గుండె సంబంధిత పరీక్షలు' నిర్వహించారు. ఈ అవకాశాన్ని అనేక మంది మీడియా ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులు వినియోగించు కోవటం జరిగింది. ఈ సందర్భముగా ప్రముఖ కార్డియాలజిస్ట్ డా.యూ. ఆదినారాయణ మాట్లాడుతూ గుండె సంబంధిత సమస్యలకు మూలం ఆహారపుఅలవాట్లు మాత్రమేనన్నారు. ఆరోగ్యకరమైన మరియు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని,క్రమం తప్పకుండా గుండె సంబంధిత పరీక్ష పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ప్రముఖ హృదయ వైద్య నిపుణులు డా.ఎస్ ఎన్ పాండా మాట్లాడుతూ కోవిడ్ అనంతరం హృద్రోగుల సంఖ్య పెరిగిందన్నారు. సకాలంలో హాస్పటల్కి వచ్చినట్లయితే గుండెపోటు మరియు స్ట్రోక్ ల వలన కలుగుతున్న అకాల మరణాలను 80% తగ్గించవచ్చు అన్నారు. సూర్య గ్లోబల్ హాస్పిటల్స్ అధినేత డా.బిహెచ్ పీఎస్.వీర్రాజు మాట్లాడుతూ 24 గంటలు కార్డియాలిజిస్ట్ అందుబాటులో ఉన్నందున అనేక మందికి త్వరితగతిలో వైద్య సేవలు అందించ గలుగుతున్నామన్నారు.కార్యక్రమంలో రాజా, సీఈవో తిరుపతి రావు, హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# అండర్-19 ఎ.పి. టీమ్కు ఎన్నారై విద్యార్థి



**ఆగిరిపల్లి,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగంలో రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తాతా సాయి ప్రకాష్ అండర్-19 ఎ.పి. టీమ్కు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ ఆర్ వెంకట్రావు తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోని మహెరీలి నగరంలో అక్టోబర్ 4న జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో సాయి ప్రకాష్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సి. నాగభాస్కర్, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎన్.వి. సురేంద్ర బాబు, విభాగాధిపతి సి.హెచ్. మురళీకృష్ణ, ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్. మాధవరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. గౌతు తదితరులు సాయి ప్రకాష్ ను అభినందించారు.

# ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మ కనకదుర్గమ్మ



**విస్సన్నపేట,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని ద్వారకా నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ క్రోధి నామ సంవత్సర ఆశయుజ శుద్ధ పాడ్యమి గురువారం అనగా 3 అక్టోబర్ 20 24 నుండి శుద్ధ దశమి శనివారం అక్టోబర్ 12వ తేదీ వరకు దసరా నవరాత్రుల కార్యక్రమం అమ్మవారు శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి, శ్రీ అన్నపూర్ణా దేవి శనివారం, ఆదివారం శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, శ్రీ మహా చండీ దేవి సోమవారం , మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ సరస్వతి దేవి బుధవారం , గురువారం శ్రీ దుర్గా దేవి, శ్రీ మహిషాసుర మర్దనీ దేవి శుక్రవారం, శనివారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి రూపాలలో నైనానందకరమైన అలంకారాలతో సాక్షాత్కరించనున్నరని మీడియాకు తెలిపారు. మూడవ తేదీ ఉదయం గురువారం 8 గంటలకు శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి పూజ పుణ్యాహావాచన నవగ్రహ మండపారాధన అఖండ జ్యోతి కలశ స్థాపనలతో పాటు పూజా కార్యక్రమంలో గంధం సత్య శ్రీ హనుమంతరావు సాయి లక్ష్మీ దంపతులు, కుక్కడపు ప్రసాదరావు అలివేలు మంగ తయారు దంపతులు పాల్గొని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 13వ తేదీ ఆదివారం అమ్మవారి ఊరేగింపు 14వ తేదీ సోమవారం ఉదయం దేవస్థానం ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమం జరగనున్నాయని తెలిపారు.

# సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు: మల్లాది విష్ణు



**విజయవాడ, సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** తిరుమల ప్రసాదంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వ్యాఖ్యానించారు. లడ్డూ తయారీపై చంద్రబాబు చేసిన దుష్ప్రచారం, దేవుడిని రాజకీయాల్లోకి లాగడంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం తీవ్రంగా పరిగణించిందన్నారు. కల్తీ నెయ్యి వాడినట్లు ఆధారాలున్నాయా..? అంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండాలని.. జూలైలో రిపోర్ట్ వస్తే, సెప్టెంబర్లో చెప్పారెందుకు..? అసలు రిజెక్ట్ చేసిన నెయ్యి.. వాడే పరిస్థితి ఎలా ఉంటుంది..? అంటూ సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నలకు బాబు, పవన్ ఖచ్చితంగా సమాధానం చెప్పాలన్నారు. శ్రీవారి ప్రసాదంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి చెప్పిందే నిజం అయిందని.. వాస్తవాలు తెలుసుకోకుండా అత్యుత్సాహం ప్రదర్శించిన బీజేపీ నేతలు ఇప్పుడేం మాట్లాడతారని మల్లాది విష్ణు ప్రశ్నించారు. గత పది రోజులుగా కోట్లాది మంది భక్తులను గందరగోళానికి గురిచేసినందుకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఇంతకాలం అబద్దాలను విస్తృతంగా ప్రచారం చేసి వెంకటేశ్వరస్వామి ప్రతిష్టను మంటకలిపినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# సొంత ఖర్చుతో రోడ్డు మరమత్తు పనులు నిర్వహించిన టి.డి.పి.నేత గురజాల అజయ్ కుమార్



**వీరులపాడు,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** జుజ్జూరు మరియు చట్టనవరం గ్రామాల మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడ డంతో తెలుగుదేశం నాయకులు గురజాల అజయ్ కుమార్ మరమత్తులు చేపట్టారు. ఆదివారం నాడు జుజ్జూరు చట్టనవరం గ్రామాల రోడ్డు మరమ్మత కార్యక్రమాన్ని గురుజాల అజయ్ కుమార్ సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టిన కార్యక్రమం పలు గ్రామాల రైతులు ప్రజల అభినందనలు తెలిపారు. ఈ రోడ్డు మరమ్మత్తు కోసం 40 టన్నుల కషర్ మెటల్ 30 టన్నుల రబీసు ఆరు ట్రాక్టర్ల మెటల్ గ్రావెల్ జెసిపి సాయంతో మరమ్మతులు చేపట్టారు. సుమారుగా ఈ రోడ్డు మరవత్తు కోసం 50 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. ఈ మరమత్తు కార్యక్రమంలో చట్టం నగరం గ్రామానికి చెందిన కోట భారత్ కుమార్ పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ కార్యాలయాల నిర్వహణ గ్రాంట్స్ ను విడుదల చేయాలి

● విద్యాశాఖ కార్యదర్శి కి ఎంఈఓ -1 అసోసియేషన్ లేఖ



**విజయవాడ, సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** మండల విద్యాశాఖ కార్యాలయాల (ఎం ఆర్ సి) నిర్వహణ గ్రాంట్స్ ను సత్వరమే విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ కు లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు మండల విద్యాశాఖాధికారులు -1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈవో కార్యాలయాల నిర్వహణ నిధులు (ఎమ్మార్సీ గ్రాంట్స్) గత రెండేళ్ల నుండి విడుదల కాలేదన్నారు. ఇందువలన ఎంఈవో కార్యాలయాల నిర్వహణ ఖర్చుల భారంతో ఎంఈవో- 1 లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శాఖా పరంగా ఎటువంటి నిధులు రానప్పటికీ ఎంఈఓ -1లు అన్ని ప్రభుత్వ విద్యా పథకాల నిర్వహణ కొరకు, వివిధ సమావేశాలకు స్వంత డబ్బులు ఖర్చు చేసి ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా ప్రతి నెల ఆఫీస్ విద్యుత్ చార్జీలు, ఇంటర్నెట్ ఖర్చులు, స్టేషనరీ ఖర్చులతో సహా ఇతర నిర్వహణ ఖర్చుల భారం తో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటీవల విద్యా శాఖ నిమిత్తం రూ. 413 కోట్ల 46 లక్షల నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, ఆ నిధులు నుంచైనా ఎంఈఓ కార్యాలయాల నిర్వహణకు నిధులను సర్దుబాటు చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా కార్యాలయ నిర్వహణా ఖర్చులు అధికంగా పెరిగిన దృష్ట్యా నిర్వహణా గ్రాంట్ ఈ ఏడాది నుండి రూ. రెండు లక్షలకు పెంపుదల చేసి, విడుదల చేయాలని లేఖలో విజ్ఞప్తి చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టీం కు సెలెక్ట్ అయిన జెడ్పి హెచ్ఎస్ బాయ్స్ విద్యార్థి



**ఒంగోలు,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఒంగోలు లోని మున్సిపల్ స్కూల్ గ్రౌండ్ నందు జరిగిన అండర్ 17 బాలుర జిల్లా ఫుట్బాల్ టీం సభ్యునిగా ఎం.అభి ఎంపిక అయ్యారని జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల నుంచి ప్రకాశం జిల్లా జట్టు తరుపున రాష్ట్రస్థాయిలో జరిగే ఫుట్బాల్ ఆట నందు సభ్యునిగా ఎంపికైన ఎం. అభి ని అభినందిస్తు, విద్యార్థి దశలో క్రీడలలో ప్రతిభ చూపించిన విద్యార్థులు తమ జీవిత కాలంలో అత్యున్నత వ్యక్తిత్వం గల వ్యక్తులుగా అభివృద్ధి చెందగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. జాహ్నవి ప్రియ, చెన్న కృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరికైనా వర్తింప చేయాలి

● బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు



**విస్సన్నపేట,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** హిందూ దేవాలయాలతో పాటు క్రిస్టియన్ ముస్లిం దేవాలయాలకు కూడా రాజకీయ నాయకులు అధికారులు తోపాటు ప్రజలకు కూడా ఒకే చట్టం అమలయ్యేలా నిర్ణయం తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు ఎన్ సూరిబాబు మీడియా సమావేశంలో చెప్పారు. ఏపీ ప్రభుత్వం డిక్లరేషన్ విధానాన్ని అమలు చేయడం ఎంతో మంచిదని పబ్లిసిటీ కోసం కాకుండా దేవుని పైన నమ్మకం ఉన్నవారే దేవాలయానికి రావాలని గుడిలో బొట్టు పెట్టించుకోవడం విభూది రాయించుకోవడం తీర్థం పుచ్చుకోవటం దీవెనలు తీసుకోవడం ప్రార్థనలు చేయించుకోవడం వంటి వాటిని వద్దనకుండా స్వీకరించేవారు మాత్రమే ఆయా మత ప్రసిద్ధ స్థలాలకు అడుగు పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదరెడ్ల అభివృద్ధే ధ్యేయం

● రెడ్ల ఐక్య వేదిక మేధోమధన సదస్సులో వక్తలు






**నెల్లూరు,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఎక్కడైనా విద్య, విజ్ఞానం వుంటే సంపద వస్తుంది, తద్వారా పలుకుబడి పెరిగి జాతి అభివృద్ధి చెందుతుందని రెడ్ల ఐక్య వేదిక మేధోమధన సదస్సులో వక్తలు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ఏ ఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన రెడ్ల ఐక్యవేదిక మహా సదస్సులో పలువురు వక్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అభివృద్ధి చెంది నగరాల్లో వుంటున్న రెడ్లు పట్నం నుంచి పల్లెదాకా వెళ్లి పేద రెడ్లను అభివృద్ధి చేయాలన్నారు. రెడ్డి అంటే కులం కాదు ప్రగతి పదానికి నిదర్శనమని నిరూపించాలని రెడ్డి జాగృతి నేత పిట్టా శ్రీనివాసులు రెడ్డి కోరారు. ఇతర గ్రహాల్లో మానవుడు ఆవాసాలు ఏర్పరుచుకునే రోజులు రానున్నాయని, మొదటగా రెడ్డి డి ఎన్ ఏ అక్కడ అడుగుపెట్టాలని, అంతటి అభివృద్ధి సాధించాలంటే ప్రతి రెడ్డి కంకణం కట్టాలని ప్రముఖ శాస్త్రవేత్త కె పి జె రెడ్డి కోరారు. ఐక్యంగా వుంటే పోరాటంతో ఏదైనా సాధించుకోవచ్చని, ఈ డబ్లు ఎస్ కోటా ప్రస్తుత పేద రెడ్లకు ఎంతోకొంత ప్రయోజనం చేకూరుతుందని, దీనిని బాగా ఉపయోగించుకోవాలని ఓ సీ సంక్షేమ సంఘం నేత కరుణాకర్ రెడ్డి కోరారు. అనంతరం మాదారెడ్డి, సురేంద్ర రెడ్డి, సుమతీ రెడ్డి, డాక్టర్ బీబీ రెడ్డి, పద్మజా రెడ్డి, మాధవ రెడ్డి తదితరులు మాట్లాడుతూ నెల్లూరులో రెడ్ల ఐక్య వేదిక చేసున్న సంక్షేమ కార్యక్రమాలు అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే రెడ్లు నడిపే సంస్థల్లో రెడ్డి బిడ్డలకు విద్య, ఉద్యోగ, వ్యాపారాల్లో రాయితీలు ఇచ్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రెడ్ల ఐక్య వేదిక నాయకులు డాక్టర్ బీ వీ రెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అధ్యక్షులు గా నిర్మలా నరసింహారెడ్డి వ్యవహరించారు. వేదిక నాయకులు, హైటెక్ రమణారెడ్డి, ధనుంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పేద రెడ్డి బిడ్డలకు, స్కాలర్ షిప్పులు, బ్యాగులు, మెమోంటోలు, బహుమతులు అందజేశారు. సదస్సుకు విచ్చేసిన వారికి చక్కటి నెల్లూరు రుచులతో కూడిన అల్పాహార, విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

# దివంగత నాగపూరి బాల మల్లేష్ దంపతులకు ఘన నివాళి



**హైదరాబాద్, సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** షేక్ పేట గంగపుత్ర సంఘం ఫంక్షన్ హాల్ సాయిబాబా గుడి దగ్గర గంటారోహణ కార్యక్రమం కీర్తిశేషులు నాగపురి బాల మల్లేష్ యాదవ్ కీర్తిశేషులు నాగపురి బాల రాధాబాయి క్రో ది నామ సంవత్సరం ద్వాదశి తిథి 29 .9 .24 ఆదివారం పెద్దలలో కలిపి బియ్యం ఇచ్చే కార్యక్రమం వారి ఆత్మ శాంతి కొరకు పెద్దల దీవెన కార్యక్రమం జరిగింది నాగపురి శ్రీకాంత్ నాగపురి అశోక్ మరియు కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు పెద్దలు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారు, తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ సైదులు యాదగిరి మిత్ర బృందం పాల్గొనడం జరిగింది బేరి రామచంద్ర యాదవ్ ఈ గంటారోహణ కార్యక్రమంలో పాల్గొని పుష్పాలతో కీర్తిశేషుల వారికి ఆత్మ శాంతి కలగాలని దండం పెట్టుకోవడం పుష్పాలు అర్పించటం జరిగింది అదేవిధంగా బాల మల్లేష్(81) రాధాబాయి(62) దంపతులు అన్యోన్య దంపతులు. పెద్దలలో కలుపుటకు ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగింది. భేరి రామచంద్ర యాదవ్ కుటుంబ సభ్యులు నాగపురి పాండు యాదవ్, నాగపురి శ్యామ్ యాదవ్, నాగపురి లక్ష్మణ్ యాదవ్, నాగపురి సాయి యాదవ్, నాగపురి శ్రీకాంత్ యాదవ్, నాగపురిఅశోక్ యాదవ్, నాగపురి కుటుంబ సభ్యులందరికీ బి.సి. నేత భేరి సంతాపం తెలిపారు . పెద్దల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ నమస్కరిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యాదగిరి సైదులు పుష్పాంజలి ఘటించి పెద్దలకు ఆత్మశాంతి కలగాలని పువ్వులు సమర్పించి నమస్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ (కల్వకుర్తి), తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్, యాదగిరి, సైదులు, మహేష్ యాదవ్, బంధుమిత్రులు పెద్దలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హే సేవా క్రింద ఎస్ వి వైద్య కళాశాలలో మొక్కలు నాటిన వైద్య విద్యార్థులు




**తిరుపతి,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) :** ఎస్ వి వైద్య కళాశాలలో వైద్య విద్యార్థుల చేత వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ రకములైన మొక్కలను నాటే కార్యక్రమాన్ని సోమవారము ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ప్రారంభించారు. వైద్య విద్యార్థుల చేత భారత ప్రభుత్వం,మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిలుపు మేరకు స్వచ్ఛత హే సేవ క్రింద వైద్య కళాశాలలోని ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వసీం అక్రమ్, వైద్య విద్యార్థుల చేత మొక్కలు నటించారు. పరిసరాల పరిశుభ్రత చేయుట, పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, ప్రకృతిలో మొక్కలు మనకు, జంతువులకు, ఎంతో అవసరమని , పచ్చదనం పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణకుమారి, అసోసి ప్రొఫెసర్, డాక్టర్ రామాంజనేయులు, డిప్యూటీయూ సివిల్ సర్జన్, వైద్య విద్యార్థులు, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

# చింతలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి సహకరించండి

■ బ్యాంకు రుణంతో కొనుగోలు చేసిన గేదెలు వరదల్లో గల్లంతయ్యాయి ■ స్థలాన్ని కబ్జా చేసి వైసీపీ నేతలు రాత్రికి రాత్రి రహదారి నిర్మించారు ■ 37 వ రోజు మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" కు విన్నపాల వెల్లువ ■ ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి భరోసా ■ దివ్యాంగ బాలుడుకి అప్పటికప్పుడే వీల్ చైర్ అందించిన మంత్రి



**అమరావతిః సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)**: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 37వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాలు వెల్లువెత్తాయి. ఉండవల్లిలోని నివాసంలో "ప్రజాదర్బార్" కు ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

**మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు**

**చింతలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి సహకరించండి**

– దుగ్గిరాల మండలం శృంగారపురానికి చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గ్రామంలోని శ్రీ చింతలమ్మ తల్లి దేవస్థానం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని, వర్షాకాలంలో ఆలయ పరిసర ప్రాంతాల్లో నీరు చేరి భక్తులకు అసౌకర్యం కలుగుతోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దేవస్థానం అభివృద్ధి పనులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.– తాడేపల్లి మండలం కురగల్లుకు చెందిన రాయుడు రాజు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. కురగల్లు గ్రామానికి చెందిన కట్టెపోగు ఎలీషా, ఆయన కుమారుడు కోటేశ్వరరావు వద్ద 83 సెంట్ల పొలాన్నిరూ.62 లక్షలకు కొనుగోలు చేశానని, అయితే సదరు భూమి నిషేధిత జాబితాలో ఉండటం వల్ల మ్యుటేషన్ నిలిచిపోయిందని వివరించారు. ప్రభుత్వానికి దరఖాస్తు చేయగా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించారన్నారు. అయితే భూమి విక్రయించిన కట్టెపోగు ఎలీషా మరణించడంతో ఆయన కుమారుడు తనకు రిజిస్ట్రేషన్ చేయకుండా అన్యాక్రాంతం చేసేందుకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. – ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని మంగళగిరి మండలం నూతక్కికి చెందిన పోలారెడ్డి జయభరత్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. – విజయవాడకు చెందిన ఉమా చిట్ ఫండ్ ఆస్తులు విక్రయించి డిపాజిట్ దారులను ఆదుకోవాలని నూతక్కికి చెందిన పి.శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. సదరు కంపెనీలో తాను లక్షా 35వేలు డిపాజిట్ చేసి మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.– దివ్యాంగుడైన తమ కుమారుడికి వీల్ చైర్ అందించాలని కుంచనపల్లికి చెందిన లక్ష్మీ తిరుపతమ్మ దంపతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో అప్పటికప్పుడే నూతన వీల్ చైర్ ను అందించారు. మంత్రి నారా లోకేష్ సాయం పట్ల బాలుడి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. నూతన వీల్ చైర్ లో ఇంటికి తిరిగివెళ్లారు.

**రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు** బ్యాంకు రుణంతో కొనుగోలు చేసిన గేదెలు వరదల్లో గల్లంతయ్యాయి– ఏలేరు కాలువ ఆధునీకరణ కోసం ఆరేళ్ల క్రితం సేకరించిన తమ 60 సెంట్ల వ్యవసాయ భూమికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన పెండ్యాల అమ్మన్న మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో బిల్లు మంజూరు చేశారని, అయితే ఇంతవరకు తమకు నగదు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబ అవసరాల నిమిత్తం జలవనరుల శాఖ నుంచి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి నష్టపరిహారం అందేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. – ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం ముడివేములకు చెందిన రామినేని సురేష్ బాబు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. తాను స్థాపించిన మాతృధరణి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కాజేసేందుకు మంగళగిరి నియోజకవర్గం కాజకు చెందిన ఒంటెద్దు వెంకటేశ్వరరావు, కోట మురళీకృష్ణ ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి ప్రాణహాని కూడా ఉందని ఫిర్యాదు చేశారు. కంపెనీ తాలూకా వెల్డింగ్ ఎక్స్ రే ఫిలిమ్స్, రిపోర్ట్స్ ను అపహరించి తనకు బిల్లులు రాకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. – ఇటీవల సంభవించిన వరదల్లో పెద్దఎత్తున తమ గేదెలు గల్లంతయ్యాయని, ఎంత గాలించినా జాడలేవని, నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. బ్యాంకు రుణం తీసుకుని గేదెలను కొనుగోలు చేశామని, వరదల వల్ల జీవనాధారం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.– గత వైసీపీ ప్రభుత్వంలో తన స్థలాన్ని కబ్జా చేసి రాత్రికిరాత్రి రోడ్డు నిర్మించారని, పాత రహదారిని పునరుద్ధరించడంతో పాటు తన స్థలాన్ని అన్యాక్రాంతం చేసిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా అవనిగడ్డకు చెందిన యాసం వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.– లివర్ క్యాన్సర్ తో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని నంద్యాలకు చెందిన కురవ మద్దిలేటి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**కామారెడ్డి, సెప్టెంబర్ 30,( వార్త ప్రభ ప్రతినిధి)**కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో "స్వచ్ఛతా హి సేవ" పక్షోత్సవాల్లో భాగంగా మల్టీ పర్పస్ కార్మికులకు సన్మాన కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు, మండల కేంద్రాల్లో ప్రతి నిత్యం చెత్తను తొలగిస్తూ, మురికి కాలువలను, రోడ్లను శుభ్రం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న పంచాయతీ కార్మికులను అభినందించారు. కార్మికులు బాగుంటేనే సమాజం బాగుంటుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించిందని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తున్న కార్మికుల యొక్క ఆరోగ్యం పట్ల ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడమే గాక వారికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు. లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు

# పాత్రికేయ వృత్తికి వన్నె తెచ్చిన దివంగత ఆదినారాయణ

■ ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)**: హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ కాలనీ లో గత



ముదు రోజుల క్రితం అకాల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు,ఇరవై సంవత్సరాలకు పైగా ఈటివి లో సేవలందిస్తున్న ఈటివి హైదరాబాద్ బ్యూరో చీఫ్ అదినారాయణ నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించి,వారి కుటంబ సభ్యులను పి ఎ సి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సినియర్ జర్నలిస్టు హైదరాబాద్ ఈటివి చిఫ్ బ్యూరో



అదినారయణ మృతి తిరని లోటు అని,పాత్రికేయ వృత్తికె వన్నె తెచ్చారు అని, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు..కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు..వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రి గౌడ్, పవన్ గౌడ్,కనికిరెడ్డి,కృష్ణ ప్రసాద్,శివాజీ మరియు తదితరులు పాల్గొన్నారు.

# "నా ఫౌండేషన్" ఆధ్వర్యంలో సత్ జ్ఞాన్ హై స్కూల్ లో అలరించిన అవధానం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)** భావి తరాలకు సాహితీ పరిమళాలు అందించే ఉద్దేశంతో పాటు రేపటి



భావిభారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేయడం కోసం భగవద్గీత అవధానం ఏర్పాటు చేశామని కార్యక్రమ నిర్వాహకులు "నా ఫౌండేషన్" వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, సత్ జ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం సహకారంతో సోమవారం కుత్బుల్లాపూర్ లోని సత్ జ్ఞాన్ హై స్కూల్ లో యువావధాని, ప్రవచన కర్త యెర్రంశెట్టి ఉమామహేశ్వరరావు చే భగవద్గీత అవధానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా బాధ్యతలు నిర్వహించిన నిర్వాహకులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ భావి తరాలకు



సాహిత్యంలోని మాధుర్యం, భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేసేందుకు తమ సంస్థ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగానే భగవద్గీత అవధానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం ఇరువై రెండు సంవత్సరాల ప్రాయంలోనే యువ అవధానిగా, ప్రవచనకర్తగా రాణిస్తున్న ఉమామహేశ్వరరావు భవిష్యత్తులో శతావధాని గా ఎదగాలని ఆకాంక్షించారు. సత్ జ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించి అవధానిని ఉద్దేశించి ప్రసంగించారు. ఎంత చిన్న వయసులోనే అద్భుత ప్రతిభను కనబరిచిన అవగానే భవిష్యత్తులో అత్యంత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు, విద్యార్థులు అందరూ అవధారణ మార్గదర్శకంగా తీసుకొని ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి అని కోరారు. పాఠశాల పిల్లలనే పృచ్ఛకులుగా (ప్రశ్నలు అడిగే వారిగా) పెట్టి ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల విద్యార్థులలో భగవద్గీత పట్ల ఎంతగానో ఆసక్తి ఏర్పడిందని స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం అన్నారు. ఇలాంటి చక్కటి కార్యక్రమం ఏర్పాటుకు తమ పాఠశాలను ఎంపిక చేయడం ఆనందకరమైన అంశమని ఆయన అన్నారు. అవధానం లో పాలు పంచుకున్న అవధానికి, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ అవధాని యెర్రంశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భగవద్గీతను ప్రతినిత్యం పఠించినట్లైతే తాము చదువుకుంటున్న విద్యలో కూడా మరింత రాణించగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆగండి ఏకాగ్రతతో అత్యంత అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ అవధానం లో సత్ జ్ఞాన్ హై స్కూల్ విద్యార్దిని విద్యార్థులు పృచ్ఛకులుగా పాల్గొన్నారు. శ్లోక దర్శనం – నికిత, భవ్య శ్రీ, సంఖ్యా దర్శనం – లావణ్య, నవచైతన్య, అంత్యాక్షరి – ప్రభాస్, సాయి గీత, అధ్యాయ వివరణ – యశస్విని, జలహాసిని, అఖండ పఠనం – జాహ్నవి, అఖిల, విలోమ పఠనం – శ్రీ గోదా, నందిని దూబే, అక్షర దర్శనం – హాసిని, గీతిక లు పాల్గొని అవధానికి ప్రశ్నలు సంధించారు. కాగా అప్రస్తుత ప్రసంగంలో కవి విట్టుబాబు పాల్గొని ఆవధానిని పలు ఆసక్తికరమైన ప్రశ్నలు వేసి కార్యక్రమాన్ని రంజింపజేశారు. ప్రాశ్నికులు వేసిన ప్రశ్నలకు అవధాని సమయస్ఫూర్తితో భగవద్గీత శ్లోకాలు ఆలపిస్తూ సమాధానాలు ఇచ్చారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు ను, స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం ను అభినందన పత్రాలతో, ప్రాశ్నికులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శరత్ ద్యుతి, అమృత, హరిణి, సంజనలు సభా పరిచయం చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అధికారులూ....ప్రొటోకాల్ మర్చిపోతే ఎలా...?

■ ప్రభుత్వం మారినంత మాత్రాన గ్రామా ల్లో ప్రజాప్రతినిధులు కనిపించరా....?

■ మండల సర్వసభ్య సమావేశంలో రెవెన్యూ అధికారులపై ఎంపీపీ ఆగ్రహం




**జి.కొండూరు సెప్టెంబర్ 30, ( వార్త ప్రభ ప్రతినిధి )**:ప్రోటోకాల్ ఒకటి ఉందని అధికారులు గుర్తుపెట్టుకోవాలని, ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రోటోకాల్ మర్చిపోతే ఎలా?అని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మండల రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో సోమవారం ఎంపీడీవో పి.అనురాధ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ జి.కొండూరు మండలంలో అధికారులు అసలు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపించారు.రెవిన్యూ డిపార్ట్మెంట్ అయితే గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని అన్నారు.గ్రామాలలో పంట నష్ట పోయిన రైతులను కలిశానని, పంట నష్టపరిహారం ఎంత




మందికి ఇచ్చారో కూడా వ్యవసాయ శాఖ సిబ్బంది కనీసం సమాచారం ఇవ్వడం లేదన్నారు. అలాగే రెవెన్యూ అధికారులు వరద బాధితులకు సంబంధించి నష్టపరిహారం ఎంత వచ్చింది సంబంధిత లిస్టు కూడా బయట పెట్టడం లేదని ఆగ్రహించారు. ఎంతో మంది పరిహారం అందలేదని మా దగ్గరకు వస్తున్నారని తెలిపారు.ప్రజల చేత ఎన్నుకోబడిన మాకు సమాచారం ఇవ్వకుండా అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి వివరాలు ఎలా వెళ్తున్నాయని ఆమె రెవెన్యూ అధికారులను ప్రశ్నించా రు. ఇప్పటికైనా అధికారులు వ్యవహార శైలి మార్చుకోవాలని హెచ్చరించారు. గడ్డమణుగు ఎంపీటీసీ సభ్యురాలు పలు సమస్యలను ఎంపీపీ,అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు , ఎంపీటీసీ లు, అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్

# బతుకమ్మ సంబరాలకు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ, స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ వారు బతుకమ్మ సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి శాల్వాతో సత్కరించి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ కమిటీ మహిళలు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలుగు పండిత్ నర్సింగ్ రావు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన -డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

నర్సింగ్ రావు శేష జీవితం కుటుంబంతో సంతోషంగా ఉండాలి – ఉప మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్





**జవహర్ నగర్, సెప్టెంబర్,30:(వార్తా ప్రభ)** అంకితభావం వృత్తి పట్ల గౌరవం కలిగిన ఆదర్శ ఉపాధ్యాయుడు తెలుగు పండిత్ నర్సింగ్ రావు అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న తెలుగు పండిత్ నర్సింగ్ రావు రిటైర్మెంట్ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ రావు ఉపాధ్యాయుడిగా రిటైర్మెంట్ తీసుకోవడం విద్యార్థులకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు తీరని లోటు అని ప్రతి ఒక్క ఉద్యోగికి విరమణ తప్పదని వారి యొక్క శేషజీవితం కుటుంబంతో సంతోషంగా ఉండి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# "అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత"



**అడ్డగూడూర్ సెప్టెంబర్ 30 (వార్త ప్రభ )** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసామని ఎస్సై డి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండలం అజీంపేట మూసి వాగు నుంచి అజీంపేట్ గ్రామానికి చెందిన కన్నెబోయిన వెంకటేష్ తండ్రి రాములు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన సొంత ట్రాక్టర్ తో మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నాడని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి ట్రాక్టర్ ను పట్టుకొని అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని తెలుపుతూ రాత్రిపూట అక్రమ ఇసుక రవాణా ఎవరు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలి

**వేములవాడ, సెప్టెంబర్ 30 (వార్త ప్రభ )**రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం, టెన్యూర్ పిపి నియామకం, 41(ఎ) సిఆర్పిసి, 35 బిఎన్ఎస్ఎస్, సిఆర్పిసి అమెండ్మెంట్తదితర అంశాలను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, నయీమా నాసారి ఉన్నారు.

# ఎడిటోరియల్

## పవన్ ఇమేజ్ కు అసలుసిసలు పరీక్ష

కొన్నికాంబినేషన్లు అస్సలు సూట్ కావు. ఈ విషయాన్ని జనసేనాని పవన్ కల్యాణ్ మిస్ అయ్యారా? తన మాటకు.. తన చేష్టలకు ఊగిపోయే అభిమానులకు తాజాగా పెద్ద పరీక్షే పెట్టారు. మరి.. అందులోఆయన మాట ప్రభావం ఎంతన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఇప్పుడున్న కాలంలో ప్రతి అంశానికి ఒక కొలత ఉంటుంది. దానికి తగ్గట్లే స్పందన ఉంటుంది. ఒక క్రేజ్ ఉన్న హీరో నుంచి విడుదలయ్యే భారీ సినిమా కోసం తెల్లవారుజామున మూడు గంటలకు లేచి.. నాలుగు గంటలకు సినిమా చూసేందుకు.. చిన్నా.. పెద్దా అన్న తేడా లేకుండా థియేటర్ వైపు పరుగులు తీస్తారు. అదే అభిమానులు ఫలానా పండుగ రోజున తెల్లవారుజామున మూడుగంటలకు లేచి.. చన్నీళ్లతో స్నానం చేసి.. కాళ్లకు చెప్పులు లేకుండా గుడికి వెళ్లి.. ప్రదక్షిణాలు చేయాలని చెబితే.. ఎంత మంది రియాక్టు అవుతారు? అన్న ప్రశ్నకు సమాధానం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అందరికి తెలిసిందే. ఇప్పుడు పవన్ అలాంటి పనే చేశారు. తాను నమ్మిన విషయాల్ని తాను మాత్రమే కాదు..లక్షలాది మంది చేయాలన్న మాట ఎంతవరకు పని చేస్తుందన్నది ప్రశ్న. తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో జరిగిన అపచారంపై ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన పవన్.. ఇప్పుడు ఏకంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా పదకొండు రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టాలని పిలుపునివ్వటం ఆసక్తికరంగా మారింది. తాజా ఎపిసోడ్ తో ఆయన మాటకు ఉండే ప్రభావం ఎంతన్న విషయం అందరికి అర్థమవుతుందని చెబుతున్నారు. మిగిలిన అంశాలకు హిందువలకు.. వారి దేవుడి గురించి.. నమ్మకాల నుంచి.. ధర్మం గురించి చెబితే దాన్ని ఎంత సీరియస్ గా తీసుకుంటారన్న విషయంపై పవన్ కల్యాణ్ కు అవగాహన లేనట్లుంది. తన తాజా పిలుపుతో తనకు తానే ఒక పెద్ద పరీక్షలోకి వెళ్లిపోయారు. హిందువులంతా దీక్షకు నడుం బిగించాలని పిలుపునిచ్చిన తర్వాత.. ఆ మాటకు పెద్దగా స్పందన లేకపోతే జరిగే నష్టం పవన్ కల్యాణ్ కా? లేదంటే సనాతన ధర్మానికా? అన్నది చూస్తే.. ఎవరికి తోచిన విదంగా వారు అన్వయించుకుంటారని మాత్రం చెప్పొచ్చు. అలా అని హిందువుల భక్తి ఉండదా? నమ్మకం ఉండదా? అన్న ప్రశ్నలు వేస్తే.. ఉండదని ఎవరూ చెప్పరు. కానీ.. తాము నమ్మే ధర్మానికి సంబంధించి ఫలానా పని చేయాలని చెప్పటాన్ని వారు జీర్ణించుకోరు. దేవుడ్నినమ్మటం అంటే.. రోజు గుడికి వెళ్లి.. స్వామి వారి దర్శనం చేసుకోవటం మాత్రమేనా? అన్న ప్రశ్నను సంధిస్తారు. ఇదే వ్యక్తులు.. పరీక్షలప్పుడు.. తాము ఏదైనా పెద్ద సమస్యలో ఇరుక్కున్నప్పుడు మాత్రం.. నిత్యం గుర్తుకు రాని దేవుడు.. అప్పుడు.. ఆ టైంలో మాత్రం పదే పదే గుర్తుకు వస్తాడు. ముందున్న ముగ్గురూ వీరే! అలాంటి మైండ్ సెట్ ఉన్న వారితో.. సనాతన ధర్మ పరిరక్షణ కోసం.. తిరుమల శ్రీవారికి క్షమాపణలు చెప్పుకునేందుకు దీక్ష చేపట్టాలని కోరటం.. దానికి స్పందన ఎంతన్న విషయంలో పవన్ ప్రాక్టికాలిటీ మిస్ అయ్యారా? అన్నదిప్పుడు చర్చ. ఇలాంటి పిలుపులు ఇచ్చే వేళలో.. ప్రాక్టికల్ పరిస్థితుల్ని పరిగణలోకి తీసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయినప్పటికి పవన్ పిలుపునకు ఎంతటి స్పందన ఉంటుందన్న ది కూడా ఆసక్తికరమే అవుతుంది.

## కనిగిరి ఆర్ డి ఓ కు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



**కనిగిరి సెప్టెంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన శివకేశ వర్ధన్ రెడ్డి కు సోమవారం కనిగిరి పట్టణ టిడిపి నేతలు కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కనిగిరి టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకట్ రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, ఐవీ నారాయణ, చింతలపూడి తిరుపాలు, కోటా సురేష్, పెన్నా వెంకటేశ్వర్లు, నీలిశెట్టి అంజి నాయుడు, జిలాని, రబ్బాని, ఖాదర్ వలీ, రవి, ముకుంద, కిరణ్, డీలర్ ఫిరోజ్, ముస్తాక్ కిమ్, మన్సూర్ తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ఇష్టమైన పలక




పలకేమో నల్లన
రాతేమో తెల్లన
చేయొచ్చు దానిపై
అక్షరాల సాధన
పలకంటే ఇష్టము
వ్రాయకుంటే నష్టము
అక్షరాభ్యాసనకూ
లేకుంటే కష్టము
బలపంతో స్నేహము
చేస్తుందోయ్! అనిశము
కాలానుగుణంగా
మారుతుంది రూపము
పలక, బలపం జోడి
చూడంగా అందము
ప్రాథమిక స్థాయిలో
పిల్లలకు అవసరము
ఇష్టమైనది పలక
అందరి నేస్తము పలక
బడిలోన తప్పక
దర్శనమిచ్చు పలక
నాన్న తెచ్చిన పలక
నాకు నచ్చిన పలక
తరగతి గదిలోనూ
గురువు మెచ్చిన పలక

**-గద్వాల సోమన్న**
9966414580

## కనిగిరి ప్రాంత ప్రజల గుండె జబ్బులకు చెక్ పెట్టేందుకు చర్యలు

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి సెప్టెంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి ప్రభుత్వ హాస్పటల్ ను సోమవారం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి హాస్పటల్లోని గుండెకు సంబంధించిన నూతనంగా వచ్చిన ఈసీజీ మిషన్ పనితీరును పరిశీలించారు. కనిగిరి ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలలో గుండెకు సంబంధిత వ్యాధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, హార్ట్ స్ట్రోకు గురై వచ్చే రోగులకు అత్యవసర సమయాల్లో ఖరీదైన ఇంజక్షన్ ను అందుబాటులో ఉంచామన్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు ప్రైవేటు కార్పొరేట్ హాస్పిటల్స్ కు వెళ్లే అవసరం లేకుండా కనిగిరి ప్రభుత్వ హాస్పిటల్లో అన్ని వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.



# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు!!!

- అక్టోబర్ మూడు నుండి 12వ తేదీ వరకు
- ప్రతిరోజు అమ్మవర్లకు దివ్యాలంకారాలు
- సాయంత్రం సంగీత నృత్య కార్యక్రమాలు



**మచిలీపట్నం సెప్టెంబర్ 30, ( వార్త ప్రభ ప్రతినిధి )**మచిలీపట్నం స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ ,మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ గురువారం ఉదయం గం.7-15 ని.లకు నిర్వహించే కలశస్థాపనలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతిరోజు శ్రీ పార్వతీదేవి, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మ వార్లకు ప్రత్యేక అలంకారాలు చేస్తామన్నారు. ఉదయం అమ్మవార్లకు సహస్రనామ కుంకుమార్చనలు, నగరేశ్వర స్వామికి ఏకాదశి రుద్రాభిషేకాలు, సూర్య నమస్కారాలు, పంచాక్షరి, నవగ్రహ, బాలా త్రిపుర సుందరి, పంచదశ జపాలు జరుగుతాయన్నారు. కార్యదర్శి మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ ఉదయం సామూహిక కుంకుమార్చనలతోపాటు మన సంస్కృతిని ప్రతిబింబించే మాతృ అర్చన,లక్ష్మీ కుబేర అర్చన వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడు సామా వెంకటలక్ష్మి కాంతారావు మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం సంగీత, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో కన్నుల పండుగగా అలంకరించారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలి - జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



విజయవాడ, సెప్టెంబర్ 30: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న అర్జీలకు అధికారులు నాణ్యమైన పరిష్కారాన్ని చూపడం ప్రధానమని.. విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ఈ వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన.. పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ రజనీకుమారితో కలిసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, అర్జీదారుని సమస్యను సరైన విధంగా అర్థం చేసుకొని పరిష్కరించాలని సూచించారు. నిర్దేశ గడువులోగా అర్జీలను పరిష్కరించాలని, పెండింగ్ లేకుండా చూడాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా, మండలస్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని, నాణ్యత పెరిగేలా అర్జీదారులకు భరోసా కల్పించేలా పనిచేయాలన్నారు.పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 94 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ-37, పోలీస్-14, ఎంఏయూడీ-14, పంచాయతీరాజ్-6, సర్వే-1, కోఆపరేటివ్-1, ఆరోగ్యం-1, సాంఘిక సంక్షేమం-3, పౌర సరఫరాలు-3, బ్యాంకింగ్-2, మైన్స్ అండ్ జియాలజీ-2, ఏపీఎస్ఆర్టీసీ-1, గ్రామీణ నీటి సరఫరా-1, జాతీయ రహదారులు-1, ఎక్సైజ్-1, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్-1, ఉపాధి కల్పన-1, కాలుష్య నియంత్రణ బోర్డు-1, ఇంటర్మీడియెట్ విద్య-1, వ్యవసాయం-1 ఉన్నాయి.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు

- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల ప్రసాదంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వ్యాఖ్యానించారు. లడ్డూ తయారీపై చంద్రబాబు చేసిన దుష్ప్రచారం, దేవుడిని రాజకీయాల్లోకి లాగడంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం తీవ్రంగా పరిగణించిందన్నారు. కల్తీ నెయ్యి వాడినట్లు ఆధారాలున్నాయా..? అంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసిందన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్నప్పుడు బాధ్యతగా ఉండాలని.. జూలైలో రిపోర్ట్ వస్తే, సెప్టెంబర్లో చెప్పారెందుకు..? అసలు రిజెక్ట్ చేసిన నెయ్యి.. వాడే పరిస్థితి ఎలా ఉంటుంది..? అంటూ సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నలకు బాబు, పవన్ ఖచ్చితంగా సమాధానం చెప్పాలన్నారు. శ్రీవారి ప్రసాదంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి చెప్పిందే నిజం అయిందని.. వాస్తవాలు తెలుసుకోకుండా అత్యుత్సాహం ప్రదర్శించిన బీజేపీ నేతలు ఇప్పుడేం మాట్లాడతారని మల్లాది విష్ణు ప్రశ్నించారు. గత పది రోజులుగా కోట్లాది మంది భక్తులను గందరగోళానికి గురిచేసినందుకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఇంతకాలం అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేసి వెంకటేశ్వరస్వామి ప్రతిష్టను మంటకలిపినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మాజీ దేవాదాయమంత్రి వెలంపల్లి అవినీతిపై సిట్ కు ఫిర్యాదు చేస్తాం

- జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**గతంలో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన వెలంపల్లి శ్రీనివాసరావు హయాంలో తిరుపతిలోనూ విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో జరిగిన అవకతవకలపై కూడా విచారణ చేయాలని తిరుమల విషయమై ఏర్పాటైన సిట్ కు ఫిర్యాదు చేస్తామని జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ చెప్పారు. సోమవారం భవానిపురంలోని జనసేన పశ్చిమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . గత 100 రోజుల నుంచి పత్తా లేకుండా పోయిన వెలంపల్లి తాజాగా తెరమీదకు వచ్చి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అవాకులు చవాకులు పేలుతున్నారని, దీన్ని సహించేది లేదని హెచ్చరించారు. గతంలో దేవాదాయ శాఖ మంత్రిగాను, శాసనసభ్యుడుగాను వెలంపల్లి శ్రీనివాసరావు అనేక అక్రమాలకు పాల్పడ్డారని శంకర్ ఆరోపించారు. దేవాదాయ శాఖ మంత్రిగా వెల్లంపల్లి ఉన్నప్పుడు తిరుమల లో వివిధ రకాల దర్శనాల టికెట్లను అక్రమంగా అమ్ముకున్నారని, అలాగే అనేక కాంట్రాక్టర్లను అక్రమంగా తన వారికి కట్టబెట్టారని అన్నారు. ఇదే రీతిలో విజయవాడ దుర్గగుడిలో వెండి సింహాలు మాయం కేసులో వెలంపల్లిపై ఆరోపణలు ఉన్నాయని, అలాగే దుర్గ గుడిలోని పలు కాంట్రాక్టులను అక్రమ మార్గంలో తన అనుయాయులకు కట్టబెట్టారని విమర్శించారు . వీటన్నింటిపై తాము తిరుమల లడ్డు విషయంలో ఏర్పడిన సిట్ కి ఫిర్యాదు చేసి వెల్లంపల్లి అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ కోరతామని ఆయన చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ రక్షకుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని శంకర్ కొనియాడారు. సీఎం చంద్రబాబును, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని వైసీపీ నాయకులను హెచ్చరించారు. గతంలో ఎన్నోసార్లు వెలంపల్లి శ్రీనివాసరావును అవినీతిపరుడు అంటూ ఘాటుగా విమర్శలు చేసిన పోతిన మహేష్ నేడు వెల్లంపల్లి తో అంట కాగుతున్నాడని, వెల్లంపల్లి ఒక్కసారిగా మంచివాడు అయిపోయాడా మహేష్ అంటూ ప్రశ్నించారు. ఏదేమైనా రాజకీయ దురాలోచనతో తమ నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదని, కార్యకర్తలు తరిమి కొడతారని వెల్లంపల్లి శ్రీనివాసరావు, పోతిన మహేష్ లను బాడిత శంకర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ కొప్పిరెడ్డి ఎస్ఎన్ మూర్తి , విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్, కృష్ణా జిల్లా ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ సమ్మెట రాజా నాయుడు, కృష్ణాజిల్లా ఐటి కోఆర్డినేటర్ మంతాపురం రాజేష్, జనసేన నాయకులు తంగా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి )**పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 39 వ డివిజన్ పరిధిలోని ఓ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. గుప్తా సెంటర్ ప్రాంతంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొయ్యాన అప్పారావు కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నిరుపేద కార్యకర్త అయినటువంటి కొయ్యాన అప్పారావు దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించాడని వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 39 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సోమవారం ఆర్థిక సాయంతో పాటుగా 25 కేజీల బియ్యం కూడా వారి కుటుంబానికి అందించారు. కార్యకర్తలకు ఎన్డీఏ కూటమి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే సుజనాకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్టోబర్ 3 నుంచి చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాలు



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 30: (వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా మహోత్సవాలు అక్టోబర్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (పి.సి )చెప్పారు. సోమవారం దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దసరా రోజుల్లో పలువురు ప్రముఖులు అమ్మవారి దర్శనానికి విచ్చేయనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 3వ తేదీన అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. అలాగే 4 వ తేదీన శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారం, 5 వ తేదీన శ్రీ గాయత్రీ దేవి అలంకారం, 6వ తేదీన శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం, 7 వ తేదీన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారం, 8 వ తేదీన శ్రీ సంతోషిమాత దేవి అలంకారం, 9వ తేదీన మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని వివరించారు. అలాగే 10వ తేదీన శ్రీ దుర్గాదేవి అలంకారం, 11వ తేదీన శ్రీ మహిషాసుర మర్దనీ దేవి అలంకారం, 12వ తేదీన శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో అమ్మవారు దర్శనమిస్తారని చెప్పారు. అక్టోబర్ 14వ తేదీ సోమవారం మధ్యాహ్నం దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పనుకు రమ, తమ్మిన సూర్యకుమారి, కామందుల నరసింహారావు, ఈది ఎల్లా రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు,గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.డా అత్యుత్సాహం ప్రదర్శించిన బీజేపీ నేతలు ఇప్పుడేం మాట్లాడతారని మల్లాది విష్ణు ప్రశ్నించారు. గత పది రోజులుగా కోట్లాది మంది భక్తులను గందరగోళానికి గురిచేసినందుకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఇంతకాలం అబద్ధాలను విస్తృతంగా ప్రచారం చేసి వెంకటేశ్వరస్వామి ప్రతిష్టను మంటకలిపినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఆకుల శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్ర మాజీ రక్షణ మంత్రి పల్లం రాజు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 30: వార్తా ప్రభ ప్రతినిధి** ప్రముఖ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ను కేంద్ర మాజీ రక్షణ శాఖ మంత్రి ఎం.ఎం. పల్లంరాజు సోమవారం భవానిపురంలోని ఆకుల శ్రీనివాస్



స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు గత విషయాలను, కలిసి చేసిన పోరాటాలు ,ఉద్యమాలు గురించి, ప్రస్తుత అంశాలను గురించి మాట్లాడుకోవడం జరిగింది. గతం నుంచి ఆకుల శ్రీనివాస్- పల్లంరాజు మధ్య స్నేహ సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఆకుల శ్రీనివాస్ తో పల్లంరాజు మర్యాదపూర్వకంగా భేటీ అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరహరిశెట్టి నరసింహారావు, అన్సారి, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన అటవీ శాఖ రేంజర్ మహేశ్వర్ రెడ్డి



**కనిగిరి సెప్టెంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి అటవీ శాఖ రేంజర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వర్ రెడ్డి సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖలో జరుగుతున్న అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు ఇవ్వాలని, అటవీ ప్రాంతం అన్యకాంతానికి గురికాకుండా కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అటవీ సంపద దోచుకుంటున్న దొంగలను పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అవినీతికి పాల్పడ్డ మోపాడు గ్రామ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

**కనిగిరి సెప్టెంబర్ 30 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ చప్పిడి వరలక్ష్మి 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పనిచేయకుండా 5 లక్షల 16 వేలు యూనియన్ బ్యాంకు నుండి నిధులు డ్రా చేశారని మోపాడు గ్రామస్తులు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శిని మోపాడు గ్రామస్తులు వివరణ కోరగా గ్రామంలో మౌలిక వసతుల రూపకల్పన గాలికి వదిలేసి తన సొంత ప్రయోజనాల కోసం 15వ ఆర్థిక సంఘం నిధులు స్వాహా చేసిందని గ్రామ కార్యదర్శి గ్రామస్తులకు తెలిపారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో మహంకాళి రాజేంద్ర, మహంకాళి వెంకయ్య, మద్దినేని ఎరుకలయ్య, లక్ష్మయ్య, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మోరుబోయిన గిద్దయ్య యాదవ్, మోపాడు తెలుగు యువత అధ్యక్షులు దారపనేని సుబ్బారావు, కామిరెడ్డి తిరుపతిరెడ్డి, యర సింగ్ రాయుడు, మట్లి రాహుల్ యాదవ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

# వరద బాధితులకు రామ్ కో ఇండస్ట్రీస్ చేయూత


## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చేతుల మీదుగా నిత్యావసరాలు పంపిణీ



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 30(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇటీవల సంబంధించిన వరదలకు నదీ పరివాహక ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటువంటి కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న వారికి చేయూత ఇచ్చేందుకు ముందుకు వచ్చారు రామ్ కో ఇండస్ట్రీస్.కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పశ్చిమ ఇబ్రహీంపట్నంకు చెందిన సుమారు 700 మంది వరద బాధిత కుటుంబాలకు సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ చేతుల మీదుగా నిత్యవసర వస్తువులను అందజేశారు సంస్థ యాజమాన్యం. ఈ సందర్భంగా వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన అకాల వరదల వల్ల మైలవరం నియోజకవర్గంలో ఎంతో మంది నిరాశ్రయులయ్యారని,వారిని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు తెలిపారు. వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసిందన్నారు.రైతులకు కూడా పంటనష్టం చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. సీఎం చంద్రబాబు 74 ఏళ్ల వయసులో అర్ధరాత్రి సైతం ఇబ్రహీంపట్నంకు వచ్చి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అందరినీ అప్రమత్తం చేశారని అన్నారు. వరద బాధితులను ఆదుకుంటున్న రామ్ కో ఇండ్రస్టీస్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం ముఖ్యమంత్రి సహాయనిధికి రెండు కోట్ల విరాళం అందించి, స్థానిక ప్రజలకు కూడా తమ వంతు చేయూత అందించాలని లాంటి కార్యక్రమం చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రామ్ కో ఇండ్రస్టీస్ యాజమాన్యంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాంకో ఇండస్ట్రీస్ ప్రతినిధులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాన్ డ్రైవర్ కి ఫిట్స్..... వ్యాన్ డ్రైవర్ భార్య అప్రమత్తత

## నలందా విద్యా సంస్థల స్కూల్ వ్యాన్ విద్యార్థులకు కి తృటిలో తప్పిన ప్రమాదం



**విజయవాడ సెప్టెంబర్ 30, ( వార్త ప్రభ ప్రతినిధి )**వ్యాన్ డ్రైవర్ కి ఫిట్స్. రావడంతో అతని భార్య..అప్రమత్తమైన ఓ ఘోర ప్రమాదాన్ని తృటిలో తప్పించిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బెంజ్ సర్కిల్ వద్దకున్న నలందా స్కూల్ బస్సు సోమవారం గొల్లపూడి, భవానిపురం ప్రాంతాల్లో ని విద్యార్థిని విద్యార్థుల ను వ్యానులో ఎక్కించుకొని సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ సమీపంలో భారత్ పెట్రోల్ బంకు వద్ద మరికొందరని ఎక్కించి చిట్టినగర్ వైపుకు బయటకు దేరింది. సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జీ ఎక్కే సమయంలో వ్యాను డ్రైవర్ తడికమల్ల శ్రీను (48) కి ఫిట్స్ వచ్చాయి. వ్యాను అదుపు తప్పుతుందని గ్రహించిన స్కూల్ వ్యాన్ ఆయా అరుణ (డ్రైవర్ భార్య) అప్రమత్తమై స్టీరింగ్ ని తన చేతిలో కి తీసుకుని వ్యానుని కుడి చేతి వైపు తిప్పి అక్కడ ఉన్న ఆర్చి కి ఢీ కొట్టించగా వ్యాన్ ఆగిపోయింది. ఈ సంఘటన సమయంలో 8,9,10,చదువుతున్న పిల్లలు సుమారు 10 మంది మాత్రమే ఉండగా స్కూల్ పిల్లలు అంతా అరుణ సమయస్ఫూర్తి వల్ల ఎలాంటి గాయాలు కాలేదు. దాంతో పిల్లల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్!!!



**మచిలీపట్నం సెప్టెంబర్ 30, ( వార్త ప్రభ ప్రతినిధి)**ప్రజల నుండి అందే అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ డిఆర్ఓ చంద్రశేఖర రావు తో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మొత్తం 140 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. అందులో కొన్నింటి అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి: మండల కేంద్రమైన చల్లపల్లి గ్రామం కాపురస్తులు భూసం చంద్రశేఖర రావు మాట్లాడుతూ తనకు కొత్త మాజేరు గ్రామంలో ఒక ఎకరం 24 సెంట్లు మాగాణి భూమి కలదని సెప్టెంబర్ లో ఈ పంట నమోదు చేసిన సమయంలో ఫోర్జరీ చేసినట్లు తన దృష్టికి వచ్చిందని బాధ్యులైన వారి పైన తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన బందారు వెంకట శ్రీనివాసరావు తనకు రీ సర్వే నంబర్ 295–1 డ్యాన్స్ ఒకటిలో 108.5 చదరపు గజాల్లో నివేశన స్థలం కలదని ఆ స్థలం వెనుక సరిహద్దుదారులు అయిన దేసు రంగారావుతో సరిహద్దు సమస్య ఏర్పడి చాలా ఇబ్బందులు పడుతున్నామని గతంలో మూడుసార్లు సర్వే కోసం అర్జీ ఇచ్చామని ఇకనైనా తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీల జిల్లా కార్యదర్శులు పి. రంగారావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు ప్రతినిధులు కే శివ నాగేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. ముఖ్యంగా వరికి ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని, కంద,పసుపు తదితర వాణిజ్య పంటలకు లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, భూమి స్వభావంతో సంబంధం లేకుండా ప్రతి పంటను ఈ క్రాప్ నమోదు చేయాలని, నష్టపరిహారం అందించాలని, పాడైపోయిన మోటార్లను ఆయిల్ ఇంజిన్ లను ట్రాక్టర్లను ఉచితంగా మరమ్మతు చేయించాలని ఇసుక మేట వేసిన భూములను ప్రభుత్వమే బాగు చేయించాలని, రెండవ పంట వేసుకొనుటకు మినుము, మొక్కజొన్న విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని, జే ఎల్ జి, ఆర్ఎం జి, సిసిఆర్సి రుణాలను రద్దు చేయాలని, డ్వాక్రా మహిళల రుణాలను కనీసం 3 నెలలపాటు మారిటోరియం విధించాలని కోరుతూ అర్జీ అందజేశారు. కోర్టు కేసులకు సంబంధించి 4 వకాలత్ దాఖలు చేయాలని ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ అధికారులు వెంటనే కౌంటర్లు దాఖలు చేయాలన్నారు జలవనరుల శాఖ అధికారులు కౌంటర్లు దాఖలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ను బాధ్యులుగా చేసి కోర్టుకు హాజరయ్యే పరిస్థితి తీసుకోని వచ్చే పక్షంలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి జి శ్రీదేవి, డిఎస్ఓ పార్వతి, డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, జెడ్పిసిఈఓ కె కన్నమ నాయుడు డిపిఓ అరుణ, డీఈవో తహేరా సుల్తానా, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, సిపిఓ గణేషు, డి టి డబ్ల్యూ ధూర్జటి ఫణి, జిల్లా ఉద్యాన అధికారి జే జ్యోతి పిడి విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైన చేజర్ల విద్యార్థులు





**చేజర్ల సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)** స్వర్ణాంధ్రను సాధించుటకు రాబోవు ఐదు సంవత్సరాలలో విద్యారంగంలో తీసుకురావాల్సిన అనేక సంస్కరణలు అనే అంశంపై జిల్లా స్థాయి నందు వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు నిర్వహించారు. నిర్వహించిన వివిధ విభాగాలలో స్వర్ణాంధ్ర 2047 విద్యారంగంపై నెల్లూరులో జిల్లా స్థాయి డిబేట్ లో ప్రథమ స్థానం సాధించిన చేజర్ల మండలం విద్యార్థులు ఉడతా అనూష మరియు రాణెమ్మ మరియు వకృత్వ పోటీ విభాగంలో చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని జి పుష్ప జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించడం జరిగినది. ఇద్దరు విద్యార్థులు ఉడతా అనూష మరియు జి పుష్పలత మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన వీరు స్వర్ణాంధ్ర 2047 విద్యా సంస్కరణల పోటీ పరీక్షలలో పాల్గొని ప్రథమ తృతీయ స్థానాలు సాధించిన ఈ విద్యార్థులను పలువురు ప్రశంసిస్తున్నారు. లుంబిని విద్యాలయ కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ ఉడతా అనూష అనే విద్యార్థి మా లుంబిని విద్యాలయం తరపున జిల్లా స్థాయిలో పోటీ పరీక్షల్లో రాసి రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు మా విద్యార్థినికి మా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# వెల్లంపల్లి దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాల పట్ల విచారణ చేపట్టాలి

- అడ్డగోలుగా పలు ఆలయాలకు మంజూరు చేసిన సిజిఎఫ్ నిధులపై విచారణ చేపట్టాలి
- రాష్ట్రవ్యాప్తంగా పలు దేవస్థానలకు చెందిన భూములకు ఇచ్చిన ఎన్ ఓ సి ల పై విచారణ చేపట్టాలి.
- విజయవాడ దుర్గ గుడిలో మాయమైన మూడు వెండి సింహాలపై మళ్ళీ విచారణ చేపట్టాలి.
- విలేకరుల సమావేశంలో 42 వ, డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష డిమాండ్



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయనగరం, విశాఖపట్నం ఇతర ప్రాంతాలలో కబ్జా చేసిన దేవాదాయ శాఖకు చెందిన భూములపై విచారణ చేపట్టాలని విజయవాడ నగరంలో ఉన్న వినాయక స్వామి గుడిని దేవాదాయ శాఖ అప్పచెప్పాలి. వెల్లంపల్లి స్వంత స్వలాభాల కోసం వాడుకోవటం మానేయాలని విజయవాడ 42 వ,డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష సోమవారం డివిజనులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిమాండ్ చేశారు. మోడల్ గెస్ట్ హౌస్ దగ్గర మరియు ఏరకట్ట దిగువన ప్రెజర్ పేట దగ్గర వెల్లంపల్లి ఫౌండేషన్ బోర్డులు తీసేసి కార్పొరేషన్ వారు బోర్డులు ఏర్పాటు చేయాలి.. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వెల్లంపల్లి బినామీ పేర్లతో కొనుగోలు చేసిన ఆస్తులు పై విచారణ చేపట్టాలనివెల్లంపల్లి దేవాదాయ మంత్రిగా ఉన్నప్పుడు దోచుకున్న దేవాలయ భూములు పైన కూడా విచారణ చేపట్టాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దుర్గగుడి ఈవోగా సురేష్ బాబు ఉన్నప్పుడు వెల్లంపల్లి పాల్పడిన అవినీతిపై విచారణ చేపట్టాలనివెల్లంపల్లి ముఖ్య అనుచరుడు కొండపల్లి బుజ్జి అక్రమంగా సంపాదించిన కోట్లాది రూపాయల ఆస్తులపై విచారణ చేపట్టాలనిఎంపీ నందిగాం సురేష్, వెల్లంపల్లి శీను కలిసి చేసిన అక్రమ ఇసుక వ్యాపారం పై విచారణ చెప్పటాలనిఅదేవిధంగా ఎమ్మెల్సీ రుహుల్ల, వక్స్ బోర్డ్ డైరెక్టర్ కాజా తో కలిసి దోచుకున్న వోక్స్ బోర్డ్ భూముల పై విచారణ చేపట్టాలని ఆనాటి ప్రభుత్వం అండతో వైసీపీ నాయకులు చేసిన అన్యాయాలన్నింటిపై విచారణ జరిపించాలని ఆమె చిట్టా విప్పారు. మంత్రిగా ఉన్నప్పుడు ఓ ఎస్ డి అశోక్ ని అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదించిన ఆస్తులపై విచారణ చేపట్టాలి, ఈ వ్యవహారంలో బెల్లంపల్లి బంధువు అయిన ఓఎస్డి అశోక్ పైన విచారణ చేపట్టాలి. ఇవన్నీటిని మా అది నాయకుడు పవన్ కళ్యాణ్ దృష్టికి,చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వేలంపల్లి శ్రీను పై చర్యలు చర్యలు తీసుకోవాలని తెలియచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బొమ్ము గోవింద లక్ష్మి, ముద్రబోయిన దేవకి, మారెళ్ళ పద్మావతి,పిల్ల వేణి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# నిన్నా మొన్నటి వరకు ట్రాఫిక్ పోలీసుల చూసి చూడనట్లు ఉదాసీనత

- దసరా ఉత్సవాలు సందర్భంగా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఆక్రమణలు తొలిగింపు చర్యలు
- ఇకనుండి రోడ్డుపై ఆక్రమణ దారులపై కఠిన చర్యలే........



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి )**విజయవాడ వెస్ట్ జోన్ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకి ప్రత్యేక చర్యలు చేపట్టారు. రానున్న దసరా ఉత్సవాల్లో భాగంగా ముందస్తు చర్యలు చేపట్టారు. ముక్యంగా రోడ్లు పై అడ్డగోలుగా ఆక్రమణలు పై దృష్టి సారిస్తున్నారు. విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తరం మేరకు ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి , ఏ డి సి పి ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ సి పి రామచంద్రరావు ఆధ్వర్యంలో వన్ ట్రాఫిక్ సెక్టర్ 1 సిఐ ఏ ఉమామహేశ్వరరావు తన సిబ్బంది అమ్మ హోటల్ దగ్గర్లోని సైకిల్ షాపులు, జండా చెట్టు సెంటర్ దగ్గరలోనే ట్రాక్టర్ విడిభాగాలు ఉన్న షాపులను, పంజా సెంటర్ దగ్గర్లో సెకండ్ హ్యాండ్ తలుపులు చెక్కలు కిటికీలు అమ్మే షాపులవారు, వినాయక టెంపుల్ వెనకాల కెనాల్ రోడ్ లోని షాపుల రోడ్లలో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపుల యజమానులకు రోడ్లపై వ్యాపార వస్తువులు పెట్టకూడదని ట్రాఫిక్ ఇబ్బంది కలిగించకూడదని, రోడ్డుపై వెళ్ళ పాదచారులకు ఇబ్బంది కలిగించరాదని అలా పెట్టిన వారిపై కేసులు విధిస్తామని హెచ్చరించి షాపుల ముందు ఉన్న సామాన్లను తీసివేయాలని హెచ్చరించారు. దగ్గరుండి ఆక్రమణలు తొలిగించారు. ఈ కార్యక్రమంలో ఆనందబాబు , ఆర్ఎస్ఐ శ్రీనివాస్ , హెడ్ కానిస్టేబుల్ తిరుపతి , కానిస్టేబుల్ మౌలా తదితరులు పాల్గొన్నారు.

# దర్గాను సందర్శించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్అజీజ్

## దర్గాలు మసీదుల అభివృద్ధికి కృషి చేస్తా.- అబ్దుల్ అజీజ్





**అనుమసముద్రంపేట సెప్టెంబర్ 30 (వార్తాప్రభ)** పేటలోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాను రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదివారం రాత్రి సందర్శించారు.శ్రీ హజరత్ కాజా నాయబ్ రసూల్ వారి 251వ గంధ మహోత్సవానికి వచ్చారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ గంధ మహోత్సవం జరుగుతుంది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అయిన తొలిసారిగా ఏఎస్పేట దర్గాను సందర్శించడంతో దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ మైనారిటీ సోదరులు సాంప్రదాయబద్ధంగా స్వాగతించారు అలాగే టిడిపి మండల కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు మైనారిటీ నాయకులు తదితరులు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.దర్గాలోని వక్ఫ్ బోర్డు కార్యాలయాన్ని సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దర్గా లోపల ఉన్న శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు వేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవిని ఇవ్వడం జరిగిందని త్వరలోపూర్తిగా బోర్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని దర్గాలు మసీదులను అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు అలాగే వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అలాగే ఏఎస్పేట దర్గాలో వసతులు ఉన్నాయని ఇంకా మెరుగైన వసతుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఇప్పటికే దర్గా అభివృద్ధికి చర్యలు చేపట్టారని ఆయన సహకారంతో ఏఎస్పేట దర్గాను యాత్రస్థలంగా చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఏఎస్ పేట దర్గాకు వచ్చే భక్తులు యాత్రికులు అక్కడనుండి నెల్లూరు కసుమూరు దర్గాలకువెళ్లే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సమీ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎంపీఏ నియోజకవర్గ కార్యదర్శి ని సన్మానించిన నాయకులు




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 30 (వార్తప్రభ)**పట్టణంలో టీచర్స్ కో–ఆపరేటివ్ బిల్డింగ్ నందు ఆదివారం జరిగిన ఏపీఎంపీఏ నియోజకవర్గ సమావేశంలో ఏపీఎంపీఏ జర్నలిస్ట్ నాయకులు నియోజకవర్గ కార్యదర్శిగా నియమితులైన గడ్డం రాంబాబు యాదవ్ ని సన్మాంచారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వచ్చిన వరదల కారణంగా పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో బాలుడికి ఒక కాలు పూర్తిగా తొలగించి మరో కాలు ఇన్ఫెక్షన్స్ సోకి ట్రీట్మెంట్ చేయించుకోలేని కుటుంబ సభ్యుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి, స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకువెళ్లి ముందస్తు వైద్య సహాయం కింద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 10 లక్షలు మంజూరు చేపించడంతోపాటు. ఆర్టీసీ కాలనీ వాసులకు అధికారుల నిర్లక్ష్యంతో నిత్యవసర సరుకులు ప్రభుత్వం నుండి అందలేదని శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి బియ్యం, నూనె, దుప్పట్ల పంపిణీకి చర్యలు తీసుకొని పాత్రికేయుల గొప్పతనాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా మెచ్చుకునేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జున్ జిల్లా అధ్యక్షుడు బి విజయ్ బాబు, రాష్ట్ర నాయకులు చైతన్య, వైవి రమణ, కే సుభాష్, నియోజకవర్గ అధ్యక్షులు కాకరపర్తి రమేష్, జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు, జిల్లా నాయకులు గొల్ల శ్రీనివాసరావు, వంశి, మెటికల శ్రీనివాసరావు. నియోజకవర్గ ఏపీ ఎంపీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎంపీఏ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా గడ్డం రాంబాబు యాదవ్



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 30 (వార్తప్రభ)**పట్టణంలో టీచర్స్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ లో ఆదివారం జరిగిన ఏపీఎంపీఏ ( ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్) సమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన వార్తా ప్రభ నియోజకవర్గ రిపోర్టర్ గడ్డం రాంబాబు యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ఏపీ ఎంపీఏ నాయకులు గడ్డం రాంబాబు యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మీడియాకు సహాయ సహకారాలు అందిస్తాం

### శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట సెప్టెంబర్ 30 (వార్తప్రభ)**పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ లో ఆదివారం ఏపీ ఎంపీఏ ( ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ వివరణ ఇచ్చారు. స్పందించిన శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందిస్తానని. నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వమే స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి విధంగా చర్యలు తీసుకుంటానని. జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ను రెండు లక్షల నుండి 10 లక్షలు పెంచే విధంగా ప్రభుత్వాన్ని కోరుతానని. జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని. జర్నలిస్టుల అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ ఏపీ ఎంపీఏ నాయకులు శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు ను కట్టడి చేయండి

### నెట్టెం ను కోరిన ఏపీఎంపీఏ ప్రతినిధుల బృందం

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 30 (వార్తప్రభ)**జర్నలిస్టులపై అత్యం త హేయంగా వ్యవహరిస్తూ, దుర్భా ష లాడుతూ దౌర్జన్యాలు పాల్పడు తున్న తిరువూరు ఎమ్మెల్యే



కొలికల పూడి శ్రీనివాసరావును కట్టడి చేయాలని ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు నేతృత్వంలో ఏపీఎంపీఏ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా అధ్య క్షుడు నెట్టెం రఘురాంను కలిసి కోరారు. తిరువూరు నియోజక వర్గంలో ఆంధ్రజ్యోతి విలేఖరిపై ఆయన కక్ష సాధింపుగా వ్యవహరిం చటం, మహిళల పట్ల, పార్టీ నేతల పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేయుటం ఇతర విషయాలను నెట్టెంకు వివరించారు. జర్నలిస్టులపై దాడులతో పాటు ఇతర అంశాలన్నీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని త్వరలోనే అతనిని సీఎం చంద్రబాబు పిలిపించి ఒక నిర్ణయం తీసుకుంటారని చెప్పారు ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు హర్షణీయం కాదని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట నియోజకవర్గం అధ్యక్షులు కాకరపర్తి వెంకట రమేష్, ఉపాధ్యక్షులు బూర యశ్వంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి వల్లాపురపు వెంకటబాబు, కోశాధికారి యంద్రాతి రాకేష్ రాజ్, కార్యవర్గ సభ్యులు బేతు రంగా, బానావత్ సురేష్ నాయక్, ఇనపనూర్తి శ్రీనివాసరావు, ఎం సెల్వరాజ్, తురక రాంబాబు, తాళ్లూరి దుర్గారావు.. లీగల్ అడ్వైజర్ మరువాడ ఉమా, ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ బాణావత్ రాంబాబు ఏపీఎంపీఏ నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2, 2024 గాంధీ జయంతి సందర్భంగా కబేళా, చేపల మార్కెట్లు, మాంసపు దుకాణాలకు సెలవు,

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమసెప్టెంబర్ 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్టోబర్ 2, 2024 గాంధీ జయంతి సందర్భంగా సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఉత్తర్వుల మేరకు 2-తేదిన ( బుధవారం) నగరంలో ఉన్న కబేళాకు సెలవు ప్రకటించారు. బుధవారం రాత్రి నుండి కబేళాలో ఎటువంటి జ%శీ%తువులను వధించుటకు అనుమతి లేదు. నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల మార్కెట్లు అన్నియు కూడా తెరుచుటకు అనుమతి లేదు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించిన యెడల, లేదా షాపులను తెరిచియుండి మటన్, చికెన్ మరియు చేపలను అమ్మిన యెడల చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకొంటామని కమిషనర్ ఆదేశించారు. కావున మటన్, చికెన్, చేపలు హోల్ సేల్ మరియు రిటైల్ వ్యాపారస్తులు అన్ని షాపులు మూసి వేయాలని ఆదేశించారు.

## బొర్రా వెంకటేశ్వరరావు సేవలు చిరస్మరణీయం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కాంగ్రెస్ పార్టీకి బొర్రా వెంకటేశ్వరరావు అందించిన సేవలు, ఇబ్రహీంపట్నం ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు రాజకీయ ప్రముఖులు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మాజీ జడ్పీటీసీ సభ్యుడు బొర్రా వెంకటేశ్వరరావు సంస్మరణ సభ కొండపల్లిలోని ఆయన స్వగృహంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు బొర్రా వెంకటేశ్వరరావు చిత్రపటం వద్ద పుష్పములు సమర్పించి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన బొర్రా వెంకటేశ్వరరావు నిజాయితీ, నిబద్ధతతో పనిచేశారన్నారు. ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ సభ్యుడిగా ఉన్న కాలంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. బొర్రా కుమారులు కిరణ్, క్రాంతి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో కేంద్ర మాజీ రక్షణ శాఖ సహాయ మంత్రి పళ్లం రాజు, మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, విజయవాడ సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పీసీసీ ప్రధాన కార్యదర్శులు పరసా రాజీవ్ రతన్, మేడా సురేష్, మొవ్వా మోహన రావు, విజయవాడ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు, ధనేకుల మురళీ మోహన రావు, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు ఎంపీపీలు పాలడుగు జ్యోత్స్న, వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, విజయవాడ రూరల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు కోమటి జగన్మోహన రావు, మాజీ ఎంపీపీ తాడికొండ సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాలకోటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు వీరారెడ్డి, పోతురాజు ఏసుదాసు, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, చెరుకు ఆనందరావు, గణేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గృహ నిర్మాణ సొసైటీ లో గందరగోళం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ 8వ వార్షిక సర్వసభ్య సమావేశం గందరగోళం మధ్య అర్ధాంతరంగా ముగిసింది. కేతనకొండ శ్రీహరిపురం కాలనీలో గృహ నిర్మాణ సంఘం సమావేశాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. కోరం ఉన్నందున సమావేశాన్ని ప్రారంభిస్తున్నట్లు అధ్యక్షుడు అడ్డాల సుబ్బరాజు ప్రకటించడంతో సొసైటీ సభ్యులు అభ్యంతరం తెలిపారు. కోరం ఉందని అధ్యక్షుడు, లేదని సభ్యుల మధ్య వాదనలు జరిగాయి. సభ్యులు వేదిక వద్దకు చేరుకుని పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడికి, పాలక వర్గానికి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. వాదనలు, నినాదాలు, గందరగోళం





మధ్య సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించేశారు. అధ్యక్షుడు సుబ్బరాజు వేదిక దిగి వెళ్లిపోతుండగా తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సభ్యులు ఆయనను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సభ్యులు తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. సొసైటీలో అక్రమాలు జరిగాయని, ప్లాట్ల అభివృద్ధికి అదనంగా డబ్బు చెల్లించాలని పాలకవర్గం ఏకపక్ష నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు.

**సొసైటీలో ఎలాంటి అక్రమాలకు తావులేదు**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్ లో ఎలాంటి అక్రమాలకు తావు లేదని అధ్యక్షుడు అడ్డాల సుబ్బరాజు తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సొసైటీ నిర్వహణ అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కొన్ని సంవత్సరాలుగా 2100 మంది పైగా సభ్యుల నమ్మకంతో నడుస్తున్న సొసైటీ అన్నారు. కొందరు సొసైటీలోని సభ్యులు ఉద్దేశపూర్వకంగా సొసైటీపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. సమావేశానికి వస్తున్న సభ్యులను కూడా అడ్డుకుంటున్నారని తెలిపారు. పూర్తి మెజార్టీ సభ్యుల మద్దతుతోనే సమావేశం జరిగిందని, తీర్మానాలు ఆమోదం పొందాయన్నారు. సొసైటీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకున్నామని వివరించారు. నిర్వహణ ఖర్చులు పెరగటంతోనే ప్లాట్ల అభివృద్ధికి సభ్యుల నుంచి సహాయం కోరామని చెప్పారు. మొదట్లో ప్లాట్ల కోసం డబ్బు చెల్లించిన వారు వెనక్కి తగ్గటంతో వారికి పూర్తి మొత్తం చెల్లించామన్నారు. సొసైటీపై నమ్మకంతోనే రైతులు పూర్తి డబ్బులు అందకుండానే భూములు రిజిస్ట్రేషన్ చేశారని వివరించారు. డబ్బు చెల్లించిన ప్రతి సభ్యుడికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామన్నారు. త్వరలోనే పూర్తిగా వెంచర్ ను అభివృద్ధి చేసి వారికి అప్పగిస్తామన్నారు. కొనుగోలు చేసినప్పటికి ఇప్పటికి భూముల రేట్లు పెరిగాయన్నారు. సొసైటీపై నమ్మకంతో పెట్టుబడి పెట్టిన ప్రతి సభ్యుడికి పూర్తి న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వ దర్యాప్తులో కూడా అంతా పారదర్శకం అని తేలిందని, ఎలాంటి దుబారా ఖర్చులు లేవని, ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు.

## జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) కి ఏపియంపిఏ వినతి

### జర్నలిస్టు సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం - యంయల్ఏ శ్రీరాం రాజగోపాల్(తాతయ్య)

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 30 (వార్తప్రభ)**పట్టణంలో టీచర్స్ కోపరేటివ్ బిల్డింగ్ లో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్,యన్.టి.ఆర్ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు బొడ్డు విజయబాబు, ప్రధాన కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు గార్ల అభినందన సభ మరియు జగ్గయ్యపేట సర్వసభ్య సమావేశం కాకరపర్తి రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), ఏపియంపిఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్, ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లిఖార్జునరావు,రాష్ట్ర కార్యదర్శి ఏవి రమణ,యన్.టి.ఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయబాబు, కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు,చైతన్య,పిఆర్ఓ మెటికల శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు యం



మాల్యాద్రి (వంశీ),గోళ్ల శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపియంపిఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్,ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లిఖార్జునరావు లు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) దృష్టికి జర్నలిస్టు సమస్యలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల హెల్త్ కార్డులను పునరుద్ధరిస్తూ జీవోను విడుదల చేసినందుకు ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ప్రత్యేకంగా ప్రభుత్వానికి,తమరికి ధన్యవాదాలు తెలియజేసారు.అదే విధంగా జర్నలిస్టుల హెల్త్ కార్డుల పరిమితిని రూ. 2 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేసారు.ప్రస్తుతం హెల్త్ కార్డుల జారీలో సాంకేతిక సమస్య నెలకొని ఉందని సమాచార శాఖ అధికారులు తెలుపుతున్నారు.ఆ సమస్యలను పరిష్కరించి జర్నలిస్టులకు ప్రభుత్వమే హెల్త్ కార్డులను అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు.జర్నలిస్టుల హెల్త్ కార్డులను మరియు యన్.టి.ఆర్ ఆరోగ్య శ్రీ కార్డులను కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యం వారు పట్టించుకోకుండా డబ్బులు కట్టి రీయంబర్స్మెంట్ చేసుకోమని సూచనలు చేస్తూ డబ్బులు కట్టని వారికి వైద్యం అందించడానికి నిరకరిస్తున్నారని,అట్టి వారిపై తగు చర్యలు తీసుకొని జర్నలస్థుల హెల్త్ కార్డులకు వైద్య సేవలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు,ఇండ్లు ప్రభుత్వమే కట్టించి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.జగ్గయ్యపేట లో గతంలో తమరి కృషి వల్ల ప్రభుత్వ ఇండ్ల స్థలాలు ఫైల్ ని కదిలించి ఉన్నారని,తరువాత ఆ ఫైల్ ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నదని,తమరు జగ్గయ్యపేట జర్నలిస్టులందరికి తమరి ప్రత్యేక కృషి ఘనతతో ఉచితంగా ఇండ్ల స్థలాలు,ఇండ్లు కట్టించి ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.ఏపియంపిఏ అసోయేషన్,మీడియా కవరేజ్ కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేసారు.జర్నలిస్టులందరికి స్థానిక ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలో ఉచితంగా యల్.కె.జి నుండి పిజి వరకు విద్యను అందించాలని విజ్ఞప్తి చేసారు.జర్నలిస్టులందరికి ఇయస్ఐ సౌకర్యం,కనీస వేతనం, ప్రమాద భీమా, ప్రత్యేకంగా వేల్ఫేర్ ఫండ్ ను కేటాయించాలని,సమాజ సేవ కోసం నిరంతరం కృషి చేస్తున్న జర్నలిస్టులకు స్థానిక కర్మాగారంలో కుటుంబ జీవనోపాధిని మెరుగుపరిచేలా వారికి ఏజెన్సీ ల మాదిరిగా పనులను కేటాయిస్తూ ఆర్థిక తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేసారు.అనంతరం సానుకూలంగా స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టులందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని భరోసానిచ్చారు.అనంతరం ఈ సర్వసభ్య సమావేశంలో ఏపియంపిఏ జగ్గయ్యపేట నియోజకవర్గ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్షులుగా కాకరపర్తి రమేష్, కార్యదర్శిగా గడ్డం రాంబాబు, కోశాధికారిగా యంద్రాతి రాకేష్ రాజ్,ఉపాధ్యక్షులుగా బాణావత్తు సురేష్ నాయక్,సహాయ కార్యదర్శిగా వల్లాపురపు వెంకన్నబాబు, లీగల్ అడ్వైజర్ గా మరువాడ ఉమా,ప్రోగ్రాం చైర్మన్ గా బాణావత్తు రాంబాబు నాయక్ మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) గారిని సభ్యులు సన్మానించడం జరిగింది.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్, ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లిఖార్జునరావు గార్లను,యన్.టి.ఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయబాబు,కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు మరియు జగ్గయ్యపేట నూతన కమిటీ అధ్యక్షులు కాకరపర్తి రమేష్,కార్యదర్శి గడ్డం రాంబాబు తదితరులను ఈ సమావేశం సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన టీచర్స్ కోపరేటివ్ బిల్డింగ్ అధ్యక్షులకు, మున్సిపల్ కౌన్సిలర్ నూకల సాంబా,రాంకో రాజు గారికి ఈ సమావేశం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపియంపిఏ జగ్గయ్యపేట నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తాం

- జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం
- ఏపీఎంపిఏ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య
- నూతన కార్యవర్గానికి తాతయ్య అభినందన




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 30 (వార్తప్రభ)**జగ్గయ్య పేట పట్టణంలో త్వరలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇతర సౌకర్యాల కల్పనకు కార్యాచరణ ప్రారంభిస్తామని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. ఆదివారం టీచర్స్ కోపరేటివ్ సొసైటీ భవనంలో జగ్గ య్యపేట ఏపీఎంపీఏ నియోజక వర్గ సమావేశం అధ్యక్షుడు కాకర పర్తి వెంకట రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తాతయ్య మాట్లాడుతూ త్వరలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టుల నివేశన స్థలాలు, ప్రమాద బీమా సౌకర్యం ఇతర సమస్యలపై కార్యా చరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సమాజానికి మంచి చెడు నిష్పక్షపాతంగా తెలియజేసే పాత్రి కేయులు అంటే ఎంతో గౌరవం ఉం దని, వారి సమస్యల పట్ల అవగా హన ఉందని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జున్ జిల్లా అధ్యక్షుడు బి విజయ్ బాబు రాష్ట్ర నాయకులు చైతన్య వైవి రమణ కే సుభాష్ తదితరులు మాట్లాడుతూ ఇటీవల జర్నలిస్టులపై జరుగు తున్న దాడులను తీవ్రంగా ఖండిం చారు. జర్నలిస్టుల సమస్యల పరి ష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరి నాటికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవ చ్చని చెప్పారు.

**రెండోసారి ఏకగ్రీవంగా నియోజకవర్గ ఏపీఎంపీఏ అధ్యక్షుడిగా రమేష్** ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా రెండోసారి కాకరపర్తి వెంకట రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బూర యశ్వంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా గడ్డం రాంబాబు, సహాయ కార్యదర్శి గా వల్లాపురపు వెంకటబాబు, కోశాధికారిగా యంద్రాతి రాకేష్ రాజ్, కార్యవర్గ సభ్యులుగా బేతు రంగా, బానావత్ సురేష్ నాయక్, ఇనపనూర్తి శ్రీనివాసరావు, ఎం సెల్వరాజ్, తురక రాంబాబు, తాళ్లూరి దుర్గారావు.. లీగల్ అడ్వైజర్ మరువాడ ఉమా, ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ బాణావత్ రాంబాబు నియమితులయ్యారు.

## దర్జాగా ఇసుక దోపిడీ


- టీడీపీ నేతలకు కాసులు కురిపిస్తున్న ఇసుక
- రాత్రివేళల్లో వందల సంఖ్యలో ఇసుక అక్రమ రవాణా



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 30 (వార్తా ప్రభ):-** ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలు ఇసుకను యథేచ్ఛగా దోచుకుంటున్నారు. మండల పరిధిలోని దాములూరు, కొటికలపూడి, మూలపాడు గ్రామాల్లో కృష్ణా నది నుంచి ఇసుకను తోడేస్తున్నారు. కృష్ణా నదికి వరదలు రాకముందు ఒకటి రెండు ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా సాగించగా పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. వరదలు వచ్చి తగ్గిన తర్వాత ఆయా గ్రామాల్లో మేట వేసిన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా వివిధ ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. దాములూరులో టీడీపీ నాయకుడు ట్రాక్టర్ కు రూ.వెయ్యి వసూళ్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. ట్రాక్టర్ ఎక్కడి నుంచి వచ్చినా ఆ నాయకుడికి డబ్బు చెల్లించాలంటున్నారు. డబ్బు చెల్లిస్తేనే ట్రాక్టర్ కు రైట్ చెబుతారని అంటున్నారు. అంతా ఆ నాయకుడి కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతుందని ఆరోపిస్తున్నారు. ఆ నాయకుడు జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో సుమారు వంద ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలిపోతోంది. ఒక్కో ట్రాక్టర్ రూ.వెయ్యి చొప్పున రోజుకు రూ.లక్ష విలువైన 100 ట్రాక్టర్ల ఇసుకను దోచేస్తున్నారు. ఇక్కడి నుంచి చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు హైదరాబాద్ తరలివెళ్లిపోతోంది. బయటకు వచ్చిన ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు పలుకుతోంది. అంటే రోజుకు రూ.5 లక్షల విలువైన ఇసుకను తరలించి టీడీపీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా రెవెన్యూ మరియు గనులు, భూగర్భ శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు.

**మూలపాడు, కొటికలపూడిలో కొనసాగుతున్న ఇసుక దందా** మూలపాడు, కొటికలపూడి గ్రామాల్లోనూ ఇసుక దందా యథేచ్ఛగా సాగిపోతోంది. ఈ గ్రామాల్లోనూ టీడీపీ నేతలు రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా తరలించి జేబులు నింపుకుంటున్నారు. అటు దాములూరు, ఇటు మూలపాడు, కొటికలపూడిలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే నాథుడు లేకుండా పోయాడు.

**కఠిన చర్యలు తీసుకుంటాం** దాములూరులో ఇసుక అక్రమ రవాణా విషయం మా దృష్టికి వచ్చింది. దీనిపై రెవెన్యూ సిబ్బందితో విచారణ చేయిస్తున్నాం. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.



# ఘనంగా రోటరీ యువజనోత్సవాల ముగింపు



గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : రోటరీ యువజనోత్సవాల ముగింపు వేడుకలు స్థానిక జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుడ్లవల్లేరు శేషాద్రి రావు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర కరుణ కుమార్ మాట్లాడుతూ నిరంతరం నేర్చుకుంటూ, సాధన చేస్తూ ఉంటేనే ఏ విద్య అయినా నిలబడుతుందని, ప్రతిరోజు ప్రణాళిక బద్ధంగా విద్యాభ్యాస కార్యక్రమాలను జరుపుకుంటే అభివృద్ధిలోకి వస్తారని విద్యార్థులకు ఉద్బోధించారు. యువజన ఉత్సవాల డైరెక్టర్ వై.రెడ్డియ్య చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల్లో నిబిడీకృతమైన కళలను వెలుగు తీసేదే ఈ యువజన ఉత్సవాల కార్యక్రమమని, మేము ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం వీటిని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు భౌతికంగాను ఆర్థికంగానూ సహకరించిన రొటేరియన్లకు, నిష్పాక్షిక న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు టిఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈసారి పట్టణంలోని అన్ని పాఠశాలల నుండి సుమారు 500 మంది విద్యార్థులు 10 రకాల పోటీల్లోని 40 రకాల విభాగాలలో పాల్గొన్నారని.. గెలుపొందిన విద్యార్థులకు 150కి పైగా మెమెంటోలు 270కి పైగా ప్రశంసా పత్రాలు అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మిద్దె శ్రీనివాసరావును, గత 20 సంవత్సరాల నుంచి వివిధ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్న పి.స్వామి దాస్ మరియు వి.బంగారు బాబులను ఘనంగా సత్కరించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానోత్సవం గావించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి.కిరణ్ బాబు, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి.నరేష్, యువజన ఉత్సవాల సలహాదారుడు ఎ.సుబ్రహ్మణ్యేశ్వరరావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో.. మూడు నుండి దసరా నవరాత్ర మహోత్సవాలు

● దేవస్థాన ఈవో కందుల వేణు గోపాలరావు.. ● దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోనే ఉత్సవాలు నిర్వహణ.. పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొని .. స్వామివారు.. అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి..





గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : గుడివాడ పట్టణంలో విశిష్టత కలిగిన శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో అక్టోబర్ మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో కందుల వేణు గోపాలరావు తెలియచేశారు. దేవస్థాన ప్రాంగణంలో ఈవో గోపాలరావు మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది ఉత్సవాలకు దేవదాయ శాఖ ఎటువంటి కమిటీలను నియమించకపోవడంతో దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఈవో గోపాలరావు వెల్లడించారు. దేవదయ శాఖ ఉత్సవ కమిటీ నియమించినట్లయితే వారి సహకారంతో.. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఉత్సవాల నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. కమిటీ నియమించక పోవడంతో.. దాతలు మరియు భక్తుల సహకారంతో శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసామని ఈవో గోపాలరావు తెలియచేశారు. ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారు మరియు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ వారి 6వ జత నేత్రదాన కార్యక్రమం



గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : గుడివాడ వాస్తువులు బురగడ్డ వెంకటేశ్వరరావు అకాల మృతి చెందినారు. వీరికి భార్య ధనలక్ష్మి శ్రీహరి, రత్నగిరి, ఫణి సురేంద్ర కుమార్ ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తె కలరు. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ టెక్నీషియన్ సాయి ద్వారా కార్నియాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నీలి శెట్టి శ్రీనివాసరావు, బచ్చు మురళీ, గాదె మోహన్ బాబు, కంతేటి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండాలమ్మ ఆలయ ఉత్సవ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము..



గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : ప్రసిద్ధి చెందిన వేమవరం శ్రీ కొండాలమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని.. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ మూడో తేదీ నుంచి జరగనున్న శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవాల.. ప్రచార గోడపత్రికలను గుడివాడ రాజేందర్ నగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థానం వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు అందజేయగా.. దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అక్టోబర్ నెల మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ.వో కొండలరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్, నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, టీడీపీ నాయకులు చేవూరు జగన్మోహన రావు, పెద్దు వీరభద్రరావు, దేవస్థాన వేద పండితులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలపై కలం జులిపించించిన నవయుగ కవి చక్రవర్తి కీర్తి శేషులు గుర్రం జాషువా..



గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : సామాజిక అసమానతలపై కలం జులిపించించిన నవయుగ కవి చక్రవర్తి కీర్తి శేషులు గుర్రం జాషువా అని మొవ్వ మండల పశు సంవర్థక ఏ.డి డా.ఎమ్ ఎస్ ఏ దివాకర్ పేర్కొన్నారు. తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస మహల్ సెంటర్ లోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా రచనలు సమాజంలోని మానసిక రుగ్మతలకు అద్దం పడుతూ ప్రతిఒక్కరిని చైతన్య పథం వైపు నడిపించాయి అన్నారు. ఈ సందర్భంగా పల్నారు జిల్లా మాచర్లకు చెందిన సాహిత్య వేత్త డి.అనిల్ కుమార్ కు కీర్తిశేషులు గుర్రం జాషువా సాహితీ స్ఫూర్తి పురస్కారం-2024 ను ప్రదానం చేశారు. మరో విశిష్ట అతిథి కోగంటి గాంధీబాబు, గౌరవ అతిథి చోరగుడి ఇశ్రాయేలు ఇరువురూ జాషువా జీవిత చరిత్ర మరియు సాహిత్యాన్ని గురించి విపులంగా వివరించారు. ముందుగా జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి సమన్వయ కర్త డి ఆర్ బి ప్రసాద్, సాహితీ వేత్తలు మోకా మాధవరావు, దుగ్గిరాల ఆనంద మోహన్ బోసు, చింతలూరి సత్యనారాయణ, చోడవరపు రూప, బండి గోవర్ధనరావు, భూపతి నాగేశ్వరరావు, అవిర్నేని వెంకటేశ్వరావు, ఘంటసాల రామకృష్ణ, పి.వి సత్యనారాయణ, వసుధ బసవేశ్వరరావు, నూలు సాంబశివరావు, ఉరిటి రామారావు, వంగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం యూనిట్‌గా ఆర్థిక సాయం జమ

● కుటుంబంలో ఒకరిని మాత్రమే గుర్తించి, వారి ఖాతాల్లో నగదు వేస్తున్నాం. ● ఈ విషయాన్ని గమనించి, అధికార యంత్రాంగానికి సహకరించాలి. ● అనవసరంగా కుటుంబంలో మిగిలిన వారు అర్జీలు దాఖలు చేయొద్దు ● జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



విజయవాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం ముంపు ప్రభావిత బాధితులకు కుటుంబం యూనిట్‌గా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని, కుటుంబంలో ఒకరిని గుర్తించి, వారి ఆధార్‌కు అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో డీబీటీ ద్వారా నగదు జమచేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కుటుంబంలో మరో వ్యక్తిని లబ్ధిదారునిగా గుర్తించడానికి వీలు లేని విషయాన్ని గుర్తించాలని, అనవసరంగా అర్జీలు దాఖలు చేయొద్దని సూచించారు. బాధితులకు అత్యంత పారదర్శకంగా సహాయం అందించడం జరుగుతోందని, ఇప్పటివరకు ఇళ్ళు, వాహనాలు తదితర నష్టాలకు సంబంధించి 1,12,481 మంది బ్యాంకు ఖాతాల్లో సాయం జమచేయడం జరిగిందన్నారు.

**ఆధార్ తో బ్యాంక్ ఖాతా అనుసంధానించుకోండి...** ఎన్యూమరేషన్ జరిగి, గుర్తించిన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం పరిహారం మంజూరు చేసిందని అయితే ఆధార్‌తో బ్యాంకు ఖాతా లింక్ కాకపోవడం, బ్యాంకు ఖాతా వినియోగంలో లేకపోవడం తదితర కారణాల వల్ల దాదాపు 20 వేల మంది ఖాతాల్లో నగదు జమకాలేదని వివరించారు. ఈ విషయాన్ని ఎస్ఎమ్ఎస్ ద్వారా లబ్ధిదారుల ఫోన్ లకు సమాచారం యిచ్చామన్నారు .అందువల్ల సత్వరమే ఆధార్‌కు బ్యాంకు ఖాతాను అనుసంధానం చేసుకొని వినియోగంలోకి తెచ్చుకోవాలని సూచించారు. ఈ విషయమై బ్యాంకులకు కూడా సూచనలిచ్చామని,సచివాలయ సిబ్బంది కూడా బాధితులకు సహకారం అందిస్తారని తెలిపారు. అర్హత పొందిన లబ్ధిదారుల జాబితాలు సచివాలయాలు, తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని.. అక్కడ పేర్లు ఉండి ఇంకా పరిహారం జమ కాకపోతే ఆధార్‌తో బ్యాంకు ఖాతా అనుసంధానం కాలేదని గుర్తించి, బ్యాంకు ఖాతాను ఆధార్ తో లింక్ చేసుకోవాలని సూచించారు. ఆధార్ తో అనుసంధానం అయిన రెండు రోజుల లోపు ఖాతాలో పరిహారం జమచేయడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనా చెందాల్సిన అవసరం లేదని, ఎవరూ ఎక్కడకూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని సూచించారు. అదేవిధంగా పరిహారం కోరుతూ గ్రీవెన్స్ లో సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించి ఆపై అర్హులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు.

# వాకర్స్ గవర్నర్లుగా సనకా సుబ్బారావు, లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు..



గుడివాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : వాకర్స్ అంతర్జాతీయ ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన 204 కృష్ణాజిల్లా 2025వ సంవత్సరం వాకర్స్ గవర్నర్లుగా ఎంపికైన సనకా సుబ్బారావు గవర్నర్ ఎలక్ట్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావులు త్వరలో బాధ్యతలు చేపడతారని వాకర్స్ క్లబ్ అంతర్జాతీయ కార్యదర్శి జనరల్ హైజాక్ పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడ లో ఆదివారం నిర్వహిoచిన 194వ అంతర్జాతీయ వాకర్స్ కౌన్సిల్ మీటింగ్ ప్రకటించారు. ఈ సందర్భంగా హైజాక్ మాట్లాడుతూ గుడివాడ క్లబ్ నుండి ఎన్నికవడానికి కారణం వాకర్స్ ఉద్యమం గుడివాడలో అగ్రగామిగా ఉందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని పర్వతనేని చంద్రశేఖరరావు, వాకర్స్ నేతలు ఎంఆర్ ప్రసాద్, బొగ్గరపు తిరుపతయ్య తదితరులు అభినందించారు.

# కొనకళ్ల నారాయణను అభినందించిన మూల్పూరి సాయి కల్యాణి



హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : నూతనంగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులైన కొనకళ్ల నారాయణరావును మచిలీపట్నంలోని ఆయన నివాసంలో తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి మాట్లాడుతూ, టీడీపీకి ఆది నుంచి అంకితభావంతో పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా పలు పదవులలో పనిచేశారని తెలిపారు. 2009, 2014 పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రానికి, జిల్లాకి మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. 2019లో జిల్లా అధ్యక్షులుగా నియమితులైన దగ్గర నుంచి వైసీపీ ఎన్ని అరాచకాలు సృష్టించినా ఎదురుకుని నాయకులకు, కార్యకర్తలను అండగా నిలిచారన్నారు. ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అకాల మరణంతో గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు సైతం నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మిత్రధర్మంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలు మేరకు జనసేన పార్టీ కోసం ఆయన తన స్థానాన్ని త్యాగం చేసి, పార్టీ ఆశయాల పట్ల తన నిబద్ధతను ప్రదర్శించారన్నారు. గతంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులుగా పనిచేసిన నారాయణ, ఆర్టీసీ గురించి వారికి అన్ని విధాల పూర్తిగా అవగాహన ఉందని, నష్టాల్లో ఉన్న ఆర్టీసీని వారు లాభాల బాటలో నడిపిస్తారనే పూర్తి నమ్మకం ఉందని సాయి కల్యాణి తెలిపారు.

# విఎల్. కన్వెన్షన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కొండబాబు




కాకినాడ,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ గాటీలో తాళ్లూరి నరసింహ మూర్తి దంపతులచే నూతనంగా నిర్మించిన విల్ కన్వెన్షన్ సెంటర్ ను సిటీ ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విల్ . కన్వెన్షన్ ఎంతో సుందరంగా తీర్చిదిద్దారాని ఈ కన్వెన్షన్ సెంటరు నగర వాసులకు ఏ శుభకార్యానికైనా అనువుగా ఉంటుందని అన్నారు. కే వి ఎల్ . కన్వెన్షన్ నిర్మాణంతో గాటీ సెంటర్ కే నూతన శోభ వచ్చిందన్నారు.కాకినాడ నగరవాసులకు అందుబాటు ధరల్లో అందించాలని కోరారు.అనంతరం వి ఎల్ కన్వెన్షన్ సెంటర్ నిర్వాహకులు తాళ్లూరి నరసింహమూర్తి మాట్లాడుతూ.మా విఎల్. కన్వెన్షన్ సెంటర్ లో అన్ని వసతులతో కూడిన సెంట్రల్ ఏసీ హాలు,కాన్ఫరెన్స్ హాలుతో పాటు మీ వివాహాది శుభకార్యలతో పాటు అన్ని వసతులు కల్పించబడ్డాయని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ బాలా త్రిపురసుందరి ఆలయం చైర్మన్ గ్రంధి బాబ్జీ, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు బచ్చు శేఖర్ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి ,వరలక్ష్మి ,తాళ్లూరి రాజేష్ , రోహిని తదితరులు పాల్గొన్నారు

# మైలవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

● అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుంజి నాగరాజు, పల్లా వెంకటరత్నం







మైలవరం,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : మైలవరం ప్రెస్ క్లబ్ (రి.నెం.224/2021) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్థానిక మైలవరం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి గుంజి నాగరాజు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ విధి విధానలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యుల ఆమోదం మేరకు నూతన కార్యవం-గ్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మైలవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా గుంజి నాగరాజు(10tv) ప్రధాన కార్యదర్శిగా పల్లా వెంకటరత్నం (వార్తా ప్రభ దినపత్రిక) ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా మల్లాది తిరుపతి రావు (6టి వి ),కోశాధికారిగా ఉయ్యూరు వెంకట్ (భారత్ న్యూస్ దినపత్రిక)లను ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శి గా జమలయ్య (కృష్ణజ్యోతి దినపత్రిక),మరో సహాయ కార్యదర్శి గా ఆకోజు దుర్గా నాగేంద్ర (INDIA NOW tv) లు ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు( గౌరవ సలహాదారులుగా బొడ్డు విజయ్ బాబు(ఆంధ్రజ్యోతి మైలవరం టౌన్) అలాగే కార్యవర్గ సభ్యులుగా వీసం సురేష్ బాబు (VSB MEDIA), తుపాకుల హరికృష్ణ (hm tv), అబ్బదాసరి మాధవ్ (సాక్షి tv), పామర్తి సత్య (స్వతంత్ర tv) ,కందుల సాంబశివరావు(న్యూస్ క్యాపిటల్ ), తమ్మిన తీమోతి (మనం,ఉదయం న్యూస్) ఉన్నారు.

# తోబుట్టువులా ఆదరించిన రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను

● ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభిస్తూ నారా భువనేశ్వరి



రాజమహేంద్రవరం,సెప్టెంబరు 30 (వార్తాప్రభ) : ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేసారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్ విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం, వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందుటుందన్నారు. స్థానిక ప్రకాశంనగర్ లో గోరంట్ల శాంతారావు (జిస్సార్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో "ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్" ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మోమోరియల్ ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వెంకట లక్ష్మి, ఎండి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో భువనేశ్వరి మాట్లాడుతూ చంద్ర బాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించారు. మా కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. అప్పట్లో ఎంత బాధలో ఉన్నా, ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నాను. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజమండ్రి ప్రజలు నా కుటుంబ సభ్యులు. వారిని ఎన్నటికీ మరువలేను" అని ఆమె పేర్కొ న్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనని, వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలని వెంటనే ప్రారంభించి రుణం తీర్చుకోవాలని అనుకున్నాను. డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ముందుకొచ్చి సహకరించారు. ఆయన తల్లి వెంకటలక్ష్మి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి సహకారం వల్లనే ఇది సాధ్యపడింది' అని ఆమె స్పష్టం చేసారు. హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయని భువనేశ్వరి చెబుతూ 4 వ ది రాజమండ్రిలో ప్రారంభించామన్నారు. 4 లక్షల 8 వేల దాతల యూనిట్లు రక్తం సేకరించి, అవసరమైన వారికి ఉచితంగా రక్తం సరఫరా చేస్తున్నామన్నారు. గర్ల్స్ ఎడ్యుకేషన్ కోసం గండిపేటలో జూనియర్ కళాశాల ప్రారంభించామని, 2 కోట్ల రూపాయలు స్కాలర్ షిప్ అందించామని ఆమె తెలిపారు. ట్రస్ట్ ప్రారంభించిన ఈ 27ఏళ్ళ ప్రస్థానంలో సహకరించిన దాతలకు, వాలంటీర్లకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ పక్షాన ఆరోగ్య సంరక్షణకు సంజీవిని, మొబైల్స్ క్లినిక్ ప్రారంభించామన్నారు. కుప్పం, సాలూరు, వంటి చోట్ల క్లినిక్ లు ఉన్నాయని, ఆమె తెలిపారు. ఎన్.టి .ఆర్ ట్రస్ట్ 13542 హెల్త్ క్యాంపులు నిర్వహించి 20 లక్షల మందికి వైద్య సేవ అందించామన్నారు. 21కోట్ల 60లక్షల రూపాయల మందులు ఉచితంగా అందించినట్లు భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ సుజల ద్వారా క్లస్టర్ ప్లాంట్ నిర్మించామన్నారు. గోదావరి వరదల్లో చిక్కుకున్న వారిని ఆదుకున్నామని,ఇవన్నీ తమ వాలంటీర్ల వల్లనే సాధ్య పడిందని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్ మరెన్ని కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తుందని భువనేశ్వరి తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న కార్యక్రమాలు అద్వితీయమన్నారు. ఎన్నో పార్టీలు, వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ ఏ పార్టీ చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలు అందిస్తోందని అన్నారు. బసవతారకం కేన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి వైద్యం అందిస్తుండగా, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తంచేసారు. తమబోటి వాళ్ళం ఏవో చిన్న చిన్న కార్యక్రమాలు మాత్రమే చేయగలమని, ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నలుమూలలా వ్యాపించాయని అయన అన్నారు. డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ, రక్తం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఇక్కడ బ్లడ్ బ్యాంకు నెలకొల్పాలని భావించి, అడిగిందే తడవుగా ఇక్కడ ఏర్పాటుచేసినందుకు భువనేశ్వరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా తలసీమియా వ్యాధిగ్రస్తులైన ఇద్దరు చిన్నారులకు భువనేశ్వరి చేతులమీదుగా పౌస్టికాహారం అందించారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం అందిస్తామని డా రాజేంద్రకుమార్ చెబుతూ దాతలు కూడా సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ అంబులెన్స్ ను నారా భువనేశ్వరి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ ఎల్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఐ ఎం ఏ అధ్యక్షులు డా గురుప్రసాద్, డాక్టర్ అగస్త్యరాజు శ్రీనివాసరాజు, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188